Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 159 | హైదరాబాద్ | శనివారం 02 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ఆర్టీసీ సమ్మె కాలానికి వేతనం

పీఆర్సీ అంశాన్ని పరిష్కరిస్తాం..
ఆర్టీసీ హక్కులను
ప్రభుత్వం కాపాడుతుంది

## కేసుల ఎత్తివేతకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

- ఆర్టీసీలో ఒక్క డ్రైవర్‌ను కూడా తగ్గించం
- గాజులరామారంలో 100.. బహదూర్‌గూడలో 150 ఎకరాల్లో బస్ టెర్మినళ్లు.. ఆర్టీసీ సంఘాల నాయకులతో సీఎం



గుర్తింపు ఎన్నికలు, విలీనంపై సమగ్ర కార్యాచరణతో రావాలని ఆర్టీసీ కార్మిక సంఘాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పీఆర్సీ అంశాన్ని ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో కార్మికులు పట్టుదలతో పనిచేయడం వల్లనే ఆర్టీసీ దేశంలోనే గొప్ప సంస్థగా నిలిచిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మిక సంఘాలతో శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సమావేశం అయ్యారు.

-2లో



# నేడు లక్షల ఫోన్లలో ఒకేసారి సైరన్ శబ్దం..

## భయపడొద్దంటున్న కేంద్రం

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

రేపు (మే 2న) దేశవ్యాప్తంగా లక్షలాది మంది మొబైల్ ఫోన్లలో ఒక్కసారిగా పెద్ద సైరన్ శబ్దం వినిపించవచ్చు. అయితే దీని గురించి ప్రజలు భయపడడం లేదా కంగారు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో ఏదైనా ప్రకృతి విపత్తులు అంటే వరదలు, తుఫానులు, భూకంపాలు వంటివి వచ్చినప్పుడు, ప్రజలందరినీ ఒకేసారి అప్రమత్తం చేయడానికి ప్రభుత్వం 'సాచెట్' అనే

- మిగతా 2వ పేజీలో



డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు

# గుడ్ న్యూస్..

## గిగ్ వర్కర్ల చట్టానికి గవర్నర్ ఆమోదం..

మే డే సందర్భంగా గెజిట్ నోటిఫికేషన్...

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా )

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు సహా అసంఘటిత రంగంలోని లక్షలాది గిగ్ వర్కర్లకు ఇది పెద్ద ఊరటగా మారింది. చాలీచాలని వేతనాలు, అధిక పని ఒత్తిడి, సామాజిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు రక్షణ కల్పించే దిశగా రూపొందించిన 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్-2026' బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారు. మే డే సందర్భంగా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. దీంతో గిగ్ వర్కర్ల హక్కులకు చట్టబద్ధత లభించనుంది. ఈ చట్టం అమలులో భాగంగా యాప్ ఆధారిత సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపడతారు. చట్టాన్ని కేవలం పత్రాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి

- మిగతా 2వ పేజీలో

# కెసిఆర్ ఇస్ రీ లోడెడ్

## జగిత్యాల నుంచి జంగ్ సైరన్.. ఈ నెల 6న వరంగల్‌లో రైతు సభ

మధ్యలో నేతలతో
అధినేత మీటింగ్

నూతనోత్సాహంతో
బీఆర్ఎస్ బాస్

కార్యకర్తల్లో ఫుల్ జోష్

వచ్చేది మన
ప్రభుత్వమే అన్న భరోసా



రానునుకున్నారా.. రాలేననుకున్నారా అన్న స్టైల్‌లో కేసీఆర్ జగిత్యాల వేదికగా అధికార పార్టీపై జంగ్ సైరన్ మోగించారు. తర్వాత తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ నాయకులతో భేటీ అయి భవిషత్ దిశానిర్దేశం చేశారు. 72 ఏళ్ల వయస్సులోనూ ఆయన పాత కేసీఆర్ కనిపించారు. ఆయన వాగ్ధాటి ఏ మాత్రం తగ్గలేదు. జగిత్యాల వేదికగా ఆయన చేసిన వ్యూహాత్మక ప్రసంగం తెలంగాణ రాజకీయాల్లో మరోమారు బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించనుందనే దిశగా సాగింది.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత జనంలో అంతగా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ కనిపించలేదు. ఆయన ఫామ్ హౌస్‌కే పరిమితమ య్యారంటూ విపక్షాలు ఆయనపై విమర్శల వర్షం కురిపించాయి. ఆ విమర్శలను తిప్పికొడుతూ కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఫామ్ హౌస్ నుంచి మళ్లీ ఫాంలోకి వచ్చారు. ఆయన లేకపోవడంతో ఇంత కాలం వెలితిగా ఉన్న తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త జోష్ తీసుకువచ్చారు. రానునుకున్నారా.. రాలేనను కున్నారా అన్న స్టైల్‌లో కేసీఆర్ జగిత్యాల వేదికగా అధికార పార్టీపై జంగ్ సైరన్ మోగించారు. తర్వాత తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ నాయకులతో భేటీ అయి భవిషత్ దిశానిర్దేశం చేశారు. ఇక ఈ నెల 6న ఉద్యమ గడ్డ ఓరుగల్లులో రైతు సభ నిర్వహించనున్నారు. ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రీలోడ్ అయ్యారు. ఇటీవల జనంలోకి వచ్చిన ఆయనలో నూతనోత్సాహం కనిపించింది. 72 ఏళ్ల వయస్సులోనూ ఆయన పాత కేసీఆర్ కనిపించారు. ఆయన వాగ్ధాటి ఏ మాత్రం తగ్గలేదు. జగిత్యాల వేదికగా ఆయన చేసిన వ్యూహాత్మక ప్రసంగం తెలంగాణ రాజకీయాల్లో మరోమారు బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించనుందనే దిశగా సాగింది. కేసీఆర్ సభకు పోటీగా ఏకంగా అధికారంలో ఉన్న సీఎం దాదాపు అదే ప్రాంతంలో సభ పెట్టి.. కేసీఆర్ సభకు ప్రాధాన్యం తగ్గించాలని ప్రయత్నించారు. కానీ, నాడు తెలంగాణ జనంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ వాసులు కేసీఆర్ సభను చూసేందుకు, ఆయన మాటలు వినేందుకు ఆసక్తి చూపించారు. లైవ్ స్ట్రీమింగ్‌లో కేసీఆర్ సభకు వచ్చిన వ్యూవర్ షిప్ ఈ విషయాన్ని తేటతెల్లం చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం.. తెలంగాణ ప్రజలకు ఏం కావాలో తెలిసిన వ్యక్తిగా ఆయన ఏం చెబుతారన్నదానిపై రెండు రాష్ట్రాల ప్రజలు ఆసక్తి కనబరిచారు.

### పార్టీ ప్రక్షాళన

ఇక తెలంగాణ భవన్ వేదికగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గులాబీ శ్రేణుల్లో కొత్త చర్చకు దారితీశాయి. ముఖ్యంగా పార్టీ కమిటీలన్నింటినీ రద్దు చేసి, కొత్త రక్తం ఎక్కించేందుకు ఆయన సిద్ధమవ్వడం.. పాత తరం నేతల ఆధిపత్యానికి స్వస్తి పలికి యువతకు పట్టం కట్టాలనే సంకేతాలను స్పష్టంగా ఇస్తోంది. ఈ ప్రక్షాళనలో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కేసీఆర్ మరింత కీలక బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీని పునర్నిర్మించే బాధ్యతను ఆయనకు అప్పగిస్తూనే, భవిష్యత్తు నాయకత్వాన్ని తయారు చేసేందుకు వినూత్న ప్రణాళికను ప్రకటించారు. ప్రతి కాలేజీలో బీఆర్ఎస్ కమిటీలు వేయాలని, యువతను పార్టీలో భాగస్వాములను చేయాలని కేసీఆర్ ఆదేశించారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, నిరంతరం

- మిగతా 2వ పేజీలో



## తుమ్మిడిహెట్టిపై శాస్త్రీయ నివేదికలు సిద్ధం చేయండి

మహారాష్ట్రతో సంప్రదింపులకు సన్నద్ధమవండి

ఉన్నతాధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

-2లో




# పెట్రో ధరలపై కౌంట్ డౌన్

ఈ వారంలోనే పెరిగే ఛాన్స్

వంట సిలెండరు ధరల భారం

యుద్ధమే కారణం

(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

ఇప్పటికే ఎల్పీజీ ధరల పెంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కేంద్రం మరో భారాన్ని మోపే అవకాశమున్నట్లు సమాచారం. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే దిశగా కేంద్రం ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. పెట్రోల్, డీజిల్‌తో పాటు గృహ సిలిండర్ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. అధికారిక ప్రకటన ఇంకా రాకపోయినా, పరిస్థితులు చూస్తుంటే ధరల పెంపుద

- మిగతా 2వ పేజీలో



# కార్మిక వ్యతిరేక సర్కార్

## రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి మేలుచేస్తారు

అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులపై చిన్నచూపు

120 మంది డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నా స్పందన లేదు

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-2లో



# వ్యాపారుల నెత్తిన గ్యాస్ బండ

## వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా రూ.993 వడ్డన

తక్షణం అమలులోకి.. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.2,321 నుంచి రూ.3,314కి చేరిక

ఇది ఎన్నికల వడ్డన.. పెట్రోల్ ధరలూ పెంచుతారు: ఏఐసీసీ అగ్రనేత రాహుల్

గ్యాస్ సిలిండర్ ధరల స్థిరీకరణలో కేంద్రం విఫలం: ఏఐసీసీ చీఫ్ అధ్యక్షుడు ఖర్గే

-2లో

# కెసిఆర్ ఇస్ రీ లోడెడ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో ఉండేలా దూకుడుగా ముందుకు వెళ్లాలని క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. పాత నేతలను పక్కన పెట్టి యువతకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కొంత అసంతృప్తి వచ్చే ప్రమాదం ఉన్నప్పటికీ, పార్టీ మనుగడకు ఇది తప్పనిసరని ఆయన భావిస్తున్నారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్లను పార్టీలోకి తీసుకుంటూనే, మరోవైపు కాలేజీ స్థాయి నుంచి క్యాడర్‌ను సిద్ధం చేయడం ద్వారా బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుందని, వచ్చే ఎన్నికలల్లో అధికారంలోకి వస్తుందని గులాబీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# నేడు లక్షల ఫోన్లలో ఒకేసారి సైరన్ శబ్దం..

(మొదటి పేజీ తరువాయి)

కొత్త సిస్టం తయారు చేసింది. ఇది సరిగ్గా పనిచేస్తుందో లేదో తెలుసుకోవడానికి టెలికమ్యూనికేషన్ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ (డీఐవోటీ) కలిసి ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయి.

### ఏం జరుగుతుంది?

మీ మొబైల్‌కు ఒక మెసేజ్ వస్తుంది. దాంతో పాటు పెద్ద సైరన్ శబ్దం వినిపిస్తుంది. ఇది కేవలం ఒక 'టెస్ట్' మాత్రమే. కాబట్టి ఈ మెసేజ్ లేదా శబ్దం చూసి మీరు ఏమీ చేయక్కర్లేదు. ఈ అత్యవసర హెచ్చరిక వ్యవస్థ ఆధారంగా పని చేస్తుంది. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ సిఫార్సు చేసిన ఈ టెక్నాలజీ ప్రస్తుతం దేశంలోని 36రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమల్లో ఉంది.

### దీనివల్ల లాభం ఏంటంటే

ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నప్పుడు సెకన్ల వ్యవధిలో వేలమందికి సమాచారం చేరుతుంది.

వరదలు లేదా తుఫానులు వచ్చే ముందు హెచ్చరికలు పంపడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చు.

ప్రమాదం ఉన్న ప్రాంతంలో ఉన్న ఫోన్లకు మాత్రమే ఈ మెసేజ్‌లు వెళ్లేలా ఈ టెక్నాలజీని రూపొందించారు.

గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే.. మే 2, 2026న మీ ఫోన్‌లో సైరన్ మోగినా లేదా ఎమర్జెన్సీ అలర్ట్ అని మెసేజ్ వచ్చినా అది ప్రభుత్వం చేస్తున్న చిన్న టెస్టింగ్ అని గమనించండి. అలాగే భయపడకుండా ఇతరులకు కూడా ఈ విషయం తెలియజేయండి. మీ ఫోన్ సైలెంట్ మోడ్‌లో ఉన్నా కూడా ఈ సైరన్ వినిపించే అవకాశం ఉంది.లి

# డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా అగ్రిగేటర్లు మరియు గిగ్ వర్కర్ల ప్రతినిధులతో కార్మికశాఖ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. కార్మికశాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ సమావేశాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పనివేళలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సంక్షేమ నిధి ఏర్పాటు వంటి కీలక అంశాలపై చర్చించి తుది మార్గదర్శకాలు రూపొందిస్తారు. మరో 10 నుంచి 15 రోజుల్లో పూర్తి స్థాయి గైడెన్స్‌పై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ఈ చట్టం అమలుతో గిగ్ రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు కంపెనీల ఆధీనంలో ఉన్న నిబంధనలకు నియంత్రణలు వస్తాయి. కార్మికుల నుంచి వసూలు చేసే సేవా రుసుములో కొంత భాగాన్ని సంక్షేమ నిధికి మళ్లించడం ద్వారా వారికి ప్రత్యక్ష లాభం చేకూరనుంది.

# పెట్రో ధరలపై కౌంటర్ డౌన్

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. తాజా అంచనాల ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.4-5 వరకు, గృహ సిలిండర్‌పై రూ.40-50 వరకు పెంపు ఉండొచ్చని చెబుతున్నారు. 2022 తర్వాత ఒకేసారి ఈ స్థాయిలో పెంపు జరగడం ఇదే మొదటిసారి కావొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితులు, అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదల, సరఫరా అంతరాయాలు వంటి కారణాలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపై ఒత్తిడి పెరిగిందని కేంద్ర వర్గాలు పేర్కొంటున్నాయి. ధరలు పెంచకపోతే కంపెనీలు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని అంటున్నారు. అయితే, ఎన్నికల అనంతరం ధరలు పెరగవని ఇటీవల కేంద్రం పేర్కొన్న విషయం తెలిసిందే. కానీ వాణిజ్య సిలిండర్ ధరను భారీగా పెంచడం ఈ ప్రకటనపై సందేహాలు రేకెత్తిస్తోంది. ఇంధన ధరల పెంపు అమలైతే సాధారణ ప్రజలపై, వ్యాపారాలపై, రవాణా రంగంపై అదనపు భారం పడే అవకాశం ఉంది. ప్రభుత్వం సబ్సిడీలు పెంచడం లేదా పన్నులు తగ్గించడం ద్వారా కొంత ఉపశమనం కలిగించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై మరో 5-7 రోజుల్లో కేంద్రం తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# తుమ్మిడిహెట్టిపై శాస్త్రీయ నివేదికలు సిద్ధం చేయండి

## మహారాష్ట్రతో సంప్రదింపులకు సన్నద్ధమవండి

## ఉన్నతాధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్, మే 1: తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించేందుకు వీలుగా మహారాష్ట్ర సర్కారుతో చర్చలకు సన్నద్ధం కావాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతర్రాష్ట్ర అధికారుల సమావేశానికి ముందుగానే... ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై ప్రాథమిక నివేదికను సిద్ధం చేయాలన్నారు. మహారాష్ట్రలో సాధ్యమైనంత మేర ముంపు తగ్గించేలా... గ్రావిటీతో నీటిని అందించేలా నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. శుక్రవారం ఆయన ఈమేరకు నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించిందని, అయితే ఆ ఎత్తుతో కట్టడం వల్ల గ్రావిటీతో జలాల తరలింపు అసాధ్యమన్నారు. ఈ నేపథ్యంలో.. దీనిని 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలోని చాప్రాల వన్యప్రాణుల అభయారణ్యంపై ప్రభావం పడుతుందా...? ముంపు ఏ స్థాయిలో ఉంటుంది..? వంటి అంశాలపై శాస్త్రీయ వివరాలను అందుబాటులో ఉంచుకునే ఆ రాష్ట్ర యంత్రాంగంతో సంప్రదింపులు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. కాగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రాణహితపై తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని కట్టి... గ్రావిటీతో ఆదిలాబాద్‌తో పాటు రంగారెడ్డి జిల్లా చేవెళ్లదాకా నీటి తరలింపునకు నాటి ప్రభుత్వం ప్రతిపాదిస్తే... ప్రాజెక్టుల రీ డిజైన్‌లో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కనపెట్టిందని ఆక్షేపించారు. రీడిజైన్‌తో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కడితే అవి విఫలమయ్యాయని అన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి సాగునీటిని తరలించడానికి వీలుగా 71.5 కి.మీ. మేర ప్రధాన కాలువ నిర్మాణం పూర్తయిందన్నారు.

# ఆర్టీసీ సమ్మె కాలానికి వేతనం

హైదరాబాద్, మే 1 (ప్రజాతీర్పు)

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై చర్చించారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనంతో పాటు కేసులు కూడా ఎత్తివేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీంతో సీఎం నిర్ణయానికి ఆర్టీసీ కార్మికుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ .. సంస్థ అభివృద్ధి, మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రజలకు మంచి సేవలు అందించ డానికి కార్యాచరణ కోసం ముందుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. 'నేను వేరు, మీరు వేరు అన్న భావన నాకు ఎప్పుడు లేదు.. అందరం కలిస్తేనే ప్రభు త్వం. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆర్టీసీ కార్మికులు కోరుకున్నారు. ఆర్టీసీ కార్మికుల పోరాటాల్లో మేం ఉన్నాం. ఆర్టీసీలో బస్సులను పెంచాం, నియామకాలు పెంచాం, ఆదాయం పెంచాం' అని సీఎం వివరించారు. 'గాజులరామారంలో బస్ టర్మినల్ కోసం 100 ఎకరాలు కేటాయించాం. శంషాబాద్‌లో బహదూర్ గూడలో 150 ఎకరా ల్లో అంతర్జాతీయ స్థాయి బస్ టర్మినల్ నిర్మిస్తాం. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రోతో అనుసంధానం చేస్తున్నాం. మినీ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేయాలనుకుంటున్నాం. డీజీల్ పైన ఆర్టీసీ ప్రతి యేడాది రూ. 2000 కోట్లు ఖర్చు చేస్తుంది. డీజీల్ ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ బస్సులను తీసుకురా వాలి. ఆదాయం పెరగాలం టే ఖర్చు తగ్గించుకోవాలి. దీని కోసం పక్కా ప్రణాళిక కావాలి. ఆర్టీసీలో బకాయిలు మా హ యాంలో పెట్టినవి కావు. కాని వాటిని క్లియ ర్ చేయడా నికి ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామాలను చెపట్టాం. ఆర్టీసీ సమస్యలు ఏవైనా నా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించాను.' అని సీఎం పేర్కొన్నారు .

### యూనియన్లపై కార్మిక సంఘాలే చర్చించుకోవాలి

యూనియన్లు, విలీనం లాంటి అంశాలపైన ప్రణాళికాబద్ధంగా కార్మిక సంఘాలే చర్చించుకుని నిర్ణయం చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆర్థిక అంశాలతో కూడా పీఆర్సీ లాంటి పైన ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంటుందని, శాశ్వత పరిష్కారం కోసం చర్చించుకుని ప్రభుత్వం ముందు ఆప్షన్స్ పెట్టాలన్నారు. రాజకీయాల ప్రభావానికి లోనైతే సంస్థకు నష్టం జరుగుతుం దని, ఆర్టీసీ అప్పులపైన ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. సంస్థలను బలోపేతం చేసుకుని నిలబెట్టుకోవడానికి కార్మికులు సహక రించాలన్నారు. ఆర్టీసీలో ఒక్క డ్రైవర్ ను కూడా తగ్గించం.. డీజీల్ ఖర్చు తగ్గించడానికే ఈవీ బస్సును ప్రోత్సహిస్తున్నామని, మహాలక్ష్మి పథకం పెట్టడం ద్వారా 8 వేల కోట్ల రూపాయలను ఆర్టీసీకి ఇచ్చామని సీఎం తెలిపారు. ఆర్టీసీ ని బాగు చేసుకునే అవకాశం కార్మికులపైనే ఉందన్నారు. కార్మికులు, డిపో మేనేజర్ల మధ్య గ్యాప్ రాకుండా అధికారులు చూడాలని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి ఉద్యోగుల బకాయిలు తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సారి ఉద్యోగులకు 1000 కోట్ల బకాయిలు విడుదల చేసినట్లు సీఎం చెప్పారు. ఈ సమా వేశంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాగూర్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజ్, ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డితో పాటు 14 కార్మిక సంఘాల నాయకులు థామస్‌రెడ్డి, అశ్వథామరెడ్డి, శంకర్, వీరాంజనేయు లు, వీఎస్‌రా వు, ఎస్ బాబు, ఈ. వెంకన్న, కమల్‌రెడ్డి, ఎంకే బోస్, బి. యాదగిరి, జి. అబ్రహం, మొగుళ్ల రాజిరెడ్డి, బి.యాదయ్య, మునిరాములు, కె. యా దయ్య, కె. సత్యనారాయణరెడ్డి, ఎండీ అక్బర్‌అలీ, కె. మనోహ ర్‌రావు, ఈ. స్వామికుమార్, హరిషన్, గోవింద్, డీవీకే రావు, కె. హనుమంతు ముదిరాజ్, దువ్వాసీ యాదయ్య, సుద్దాల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాపారుల నెత్తిన గ్యాస్ బండ

## వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా రూ.993 వడ్డన

- తక్షణం అమలులోకి.. కేంద్రం నిర్ణయం
- హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.2,321 నుంచి రూ.3,314కి చేరిక
- ఇది ఎన్నికల వడ్డన.. పెట్రోల్ ధరలూ పెంచుతారు: ఏఐసీసీ అగ్రనేత రాహుల్
- గ్యాస్ సిలిండర్ ధరల స్థిరీకరణలో కేంద్రం విఫలం: ఏఐసీసీ చీఫ్ అధ్యక్షుడు ఖర్గే



న్యూఢిల్లీ, మే 1: వ్యాపార రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ షాక్‌నిచ్చింది. వాణిజ్య సిలిండర్ (19 కిలోలు) ధరను శుక్రవారం ఏకంగా రూ.993 పెంచింది. పెంచిన ధరలు వెనువెంటనే అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది. దీంతో వివిధ రాష్ట్రాల్లో సగటున రూ.2,300 ఉండే ధర ఏకంగా రూ.3 వేలు దాటింది. ఉదాహరణకు గురువారం వరకు హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండర్ ధర రూ.2,321 ఉండగా, శుక్రవారానికి ఆ ధర రూ.3,314కు చేరుకుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగానే ఇంధన ధరలు పెంచాల్సి వచ్చిందని కేంద్ర స్పష్టం చేసింది. అయితే.. సామాన్యులకు మాత్రం ప్రభుత్వం ఊరటనిచ్చింది. గృహ అవసరాలకు వాడే సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని ప్రకటించింది. గ్యాస్ సరఫరాలో ఎలాం టి కొరత లేదని స్పష్టం చేసింది. గ్యాస్ సిలిండర్ బుకింగ్ గడువులో కూడా మార్పులు చేస్తున్నట్లు తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో ఒక బుకింగ్ నుంచి మరో బుకింగ్ మధ్య వ్యవధి 25 రోజుల సమయం ఉండాలని, అదే గ్రా మీణ ప్రాంతాల్లోనైతే ఆ వ్యవధి 45 రోజులు ఉంటుందని ప్రకటించింది. గ్యాస్ డెలివరీ సమయంలో ఏజెన్సీ నిర్వాహకులకు ఓటీపీ చెప్పడం ఇకపై తప్పనిసరి. వినియోగదారులు కేవైసీ అప్డేట్ కూడా చేయించుకో వాల్సి ఉంటుంది. మరోవైపు, పైపుల ద్వారా గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఎల్పీజీ సిలిండర్ వాడొద్దని, వాటిని తక్షణం ఏజెన్సీలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఆయిల్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్లు వినియోగించే వారికి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయవద్దని ఆదేశించింది. మ రోవైపు వాణిజ్య ధరల పెంపుపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఏఐసీసీ చీఫ్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ.. గ్యాస్ సిలిండర ధరల స్థిరీకరణ విషయంలో కేం ద్రం విఫలమైందని విమర్శించారు. ప్రధాని మోదీ మాటలకు, చేతలకు పొంతన లేదని ఆయన మండిపడ్డారు.

### ఎన్నికల వడ్డన: ఏఐసీసీ అగ్రనేత రాహుల్

వాణిజ్య సిలిండర్ ధరల పెంపు నిర్ణయాన్ని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత 'కేంద్ర ప్రభుత్వ ఎన్నికల బిల్లు' అంటూ అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రభుత్వం సామాన్యులపై భారం మోపుతుందని తాను గతంలోనే చెప్పానని గుర్తుచేశారు. ఒకే రోజు గ్యాస్ సిలిండర్ ధర రూ.993 పెరగడం చరిత్రలో ఇదే తొలిసారి జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. వలస కూలీలు వినియోగించే 5 కిలోల సిలిండర్ ధర కూడా రూ.549 నుంచి రూ.810.50కి పెరిగిందని గుర్తుచేశారు. గడిచిన మూడు నెలల్లో గ్యాస్ ధరలు సుమారు 81 శాతం పెరిగాయని గుర్తుచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడమంటే టీ దుకాణాలు, చిన్న చిన్న హోటళ్లు, ధాబాలు, బేకరీలు నడుపుకునే వారి పొట్టకొట్టడమేనని మండిపడ్డారు. ఒక సామాన్యుడు బయట అల్పాహారం తినలేదని, కనీసం టీ తాగేందుకు కూడా ఒకటికి రెండు సార్లు ఆలోచించే పరిస్థితి వస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ ధరల దాడి ఒక్క గ్యాస్ సిలిండర్ ధరలతో ఆగదని, త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయని జోస్యం చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం లాభాలను దండుకుందని, ఇప్పుడు ధరలు పెరగగానే ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. దీని ప్రభావంతో భారత ప్రభుత్వం ఇంధన ధరల పెంపునకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రానున్న వారం రోజుల్లో లీటరు పెట్రోల్, డీజిల్ ధరలు రూ.5 వరకు పెరిగే అవకాశం ఉంది. అలాగే గృహ గ్యాస్ సిలిండర్ ధర కూడా రూ.40 నుంచి 50 వరకు పెరిగే అవకాశం ఉంది.



# సబ్‌స్టేషన్ల పక్కనే సౌర విద్యుత్ ప్లాంట్లు

## విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్: సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద భూమి అందుబా టులో ఉన్న చోట ఉమ్మడి జిల్లాలో రెండు సబ్‌స్టేషన్ల పక్కన సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పాలని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి అధికారులతో శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు ఎంసీహెచ్‌ఆర్డీలో సమీక్షించారు. విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ పడకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడ లు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (రైతు డిస్కం)లో చేరికపై ఉద్యోగులు, సిబ్బందికి ఉన్న అపోహలు తొలగించాలని అధికారులకు సూచించారు. గ్రీన్‌ఎనర్జీ పాలసీలో భాగంగా ప్రాధాన్య క్రమంలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనుమతులు వెంటనే ఇవ్వాలని చెప్పారు. భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని, సోలార్ పవర్‌పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్ల (హైదరాబాద్ మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో.. జిల్లాకు రెండు చొప్పున) నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని సీఎం ఆదేశించారు.

# కార్మిక వ్యతిరేక సర్కార్

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 1 : కార్మిక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రెండేళ్లు భరిస్తే మళ్లీ కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కరోనా సమయంలో కార్మికులను కడుపులో పెట్టుకొని చూశామని, ఇతర రాష్ట్రాల కార్మికుల కోసం కేసీఆర్ ఉచిత రైళ్లను ఏర్పాటుచేసినట్లు గుర్తుచేశారు. ఒకప్పుడు హైదరాబాద్ నగరంలోని వలస కూలీల కోసం అం డగా నిలబడిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ, లేబర్ క్యాంపుల దగ్గరికి వెళ్లి మరీ వారిని కాపాడుకున్నామని తెలిపారు. లేబర్ క్యాంపుల వద్దకు వెళ్లి వారికి కావాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకున్నా మని, పొరుగు రాష్ట్రాల కార్మికులను కేసీఆర్ ప్రభుత్వం కడుపులో పెట్టి చూసుకుంటే, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ బ్యాంక్ టన్నెల్ కూలి సొరంగంలో చనిపోతే కనీసం శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితిలో ఉన్నదని విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో కేటీఆర్ మాట్లాడారు. సిగాచి పరిశ్రమలో దాదాపు 60 మంది సజీవ దహనమైతే ఆ కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, ఇస్తామన్న నష్టపరిహారాన్ని కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఒక్క మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని, ప్రభుత్వంగాని ఈ అంశంలో ఇప్పటిదాకా స్పందించలేదని, చివరికి నగరానికి బతకడానికి వచ్చిన కూలీలు, కార్మికుల ఇండ్ల మీదికి బుల్డోజర్లు పంపిస్తున్నారని మండిపడ్డారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉం టే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబ ట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించామని స్పష్టం చేశారు. సఫాయిల శ్రమను సీఎం రేవంత్రెడ్డి గుర్తించడం లేదని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూ స్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోందని ఆగ్ర హం వ్యక్తంచేశారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారని, మంత్రుల జీతాల్లో కోతవేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ఆటో అన్నలను ఆదుకుంటామని ఎన్నికలప్పుడు హామీలిచ్చిన ప్రభుత్వం వారికి మొండి చేయి చూ పించిందని, స్వయంగా రాహుల్ గాంధీని ఆటోలో దింపి ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకున్న ఆటోడ్రైవర్ పరిస్థితి ఉన్న రెండు ఆటోలు అమ్ముకొని కార్మికుడిగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్, విద్యాశాఖలను సీఎం తన వద్దే పెట్టుకున్నారని.. దీంతో ఆ వ్యవస్థలు కుప్పకూలే స్థాయి కి చేరుకుంటున్నాయన్నారు. సీఎం హోదా లో ఉన్న వ్యక్తి రాష్ట్రం దివాలా తీసిందనడం భావ్యమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలుచేస్తామని చెప్పి దాదాపు రెండున్నర సంవత్సరాలు అయినా ఒక్కదానిని పట్టించుకోలేదని, కేవ లం అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయ త్నం చేస్తున్నారని విమర్శించారు. రెండున్నర ఏళ్లలో మూడు లక్షల ఎనభై వేల కోట్ల అప్పు తీసుకొచ్చి ఒక్కరంటే ఒక్కరికి కూడా మంచిచేయని అరాచక మైనది కాంగ్రెస్ ప్రభుత్వ మన్నారు. కేసీఆర్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు, వెల్ఫేర్ బోర్డు ద్వారా 27 లక్షల మంది కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ప్రమాద భీమా, వైద్యం, వివాహ కానుక, ప్రసూతి కానుకలు, కేసీఆర్ కిట్ ఇలా అనేక అంశాలు కార్మికుల కోసం ఇచ్చారని గుర్తుచేశారు. గతంలో ఐదు లక్షల ప్రమాద భీమాను కేసీఆర్ ఇస్తే అది కూడా తీశారని, గీత కార్మికులు, నేత కార్మికులకు ఇచ్చిన ప్రమాద భీమాను కూడా తీసే శారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో అనేక చోట్ల ఎర్రజెండా పార్టీలు ఉన్నా, తెలంగాణలో మా ప్రభుత్వ హయాంలో జరిగి నన్ని కార్మిక సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా జరగలేదని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని, అంగన్వాడీలకు, పారిశుద్ధ్య కార్మికులకు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా గౌరవప్రదమైన విధంగా జీతాలను భారీగా పెంచారని గుర్తు చేశారు. ఇప్పుడు అంగన్వాడీలు జీతాలు పెంచమంటే వారిని అరెస్టులు చేస్తున్నారని, కోసుకుతిన్నా జీతాలు పెంచేదిలేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారని విమర్శించారు.

### నడ్డి విరుస్తున్న కేంద్రం...

చరిత్రలో ఎప్పుడు లేని విధంగా భారీగా 1000 రూపాయలు పెంచి పేదలకు కార్మికులకు మేడే కానుక మోడీ ఇచ్చారని, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన సిలిండర్ ధరతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నదని, హోటల్లో పనిచేసే కార్మికులకు, స్వయం ఉపాధి పైన ఆధారపడిన ప్రతి ఒక్కరికి పెంచిన ధర తీవ్రమైన ఇబ్బందికి గురిచేస్తుందని మండిపడ్డారు. మే డే రోజున ప్రధానమంత్రి మోదీ కార్మికులందరికీ మే డే కానుకగా ఈ ధరల పెంపు ఇచ్చారని ఎద్దేవా చేశారు. రూ.1000 సిలిండర్ ధర పెరగడం వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని, హైదరాబాద్‌లో రూ.3,315 కు కమర్షియల్ సిలిండర్ ధర అంటే రెస్టారెంట్లు, హోటళ్లు మూత వేసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేసే లక్షల మం ది కార్మికుల ఉపాధికి ఇబ్బంది అవుతుందన్నారు.

# లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 01 (ప్రజాతీర్పు ):**

లబ్ధిదారులు, తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా దిలవార్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో మౌనిక అనే లబ్ధిదారురాలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తిచేసిన ఇంటి నిర్మాణ పనుల వివరాలు, అయిన ఖర్చు, ప్రభుత్వ మంజూరు చేసిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చివరి దశగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణాలు నాణ్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత యాప్ లో ఆయా దశల్లో ఇంటి నిర్మాణాల ఫోటోలు నమోదు చేసి, లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే ఆయా పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ చైతన్య, హౌసింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.






## చికాగో వీరుల పోరాట స్ఫూర్తితోనే శ్రమజీవులకు స్వేచ్ఛ

### మే డే వేడుకల్లో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 01**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఎర్రజెండాను ఆవిష్కరించి, శ్రమజీవులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ?చికాగో పోరాట స్ఫూర్తిని గుర్తుచేస్తూ.. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ప్రసంగిస్తూ, మే డే చరిత్రను, దాని వెనుక ఉన్న త్యాగాలను సవివరంగా గుర్తుచేశారు. “మే 1 అంటే కేవలం ఒక సెలవు దినం కాదు, అది శ్రమజీవుల పోరాటాల చరిత్ర. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో ‘8 గంటల పని దినం’ కోసం వేలాది మంది కార్మికులు చేసిన సమ్మె ప్రపంచ చరిత్రను మలుపు తిప్పింది. హేమార్కెట్ మారణకాండలో అనేకమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి ఆనాటి పోరాటం, వారి త్యాగాల వల్లే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని, పని భద్రత, కనీస వేతనాలు వంటి హక్కులను పొందగలుగుతున్నారు. చికాగో కార్మికుల ఆ స్ఫూర్తిని మనం ఎప్పటికీ మరువకూడదు,” అని ఆయన ఉద్ఘాటించారు. చైర్మన్ తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో కార్మికుల పాత్రను కొనియాడారు. “దేశం అభివృద్ధి చెందుతోందంటే, పట్టణాలు, నగరాలు శుభ్రంగా, సుందరంగా ఉన్నాయంటే దానికి కారణం కార్మికుల కష్టం, వారి చెమటే. సమాజ నిర్మాణానికి కార్మికులే వెన్నెముకగా నిలుస్తున్నారు. వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత,” అని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారి హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మే డే స్ఫూర్తిని కొనసాగిస్తూ, కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని చైర్మన్ పిలుపునిచ్చారు. చట్టబద్ధమైన పోరాటాల ద్వారానే తమ హక్కులను మరింత బలోపేతం చేసుకోవాలని, అలాగే సమాజ అభివృద్ధిలో కూడా చురుకైన భాగస్వాములు కావాలని కోరారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, మున్సిపల్ యంత్రాంగం మరియు తాను స్వయంగా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన భరోసానిచ్చారు.

?ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, సిఐటియు (జ×ుఖ) నాయకులు, వివిధ మున్సిపల్ విభాగాల కార్మికులు మరియు శ్రమజీవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులు తమ ఐక్యతను చాటిచెబుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.



## చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలి

### గన్నేరం నర్సయ్య

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) మే 01**

మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు పయ్యావుల మల్లేశం, ఎర్ర బాబు జెండ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గన్నేరం నర్సయ్య మాట్లాడుతు ఉత్పత్తి రంగంలో భాగమై దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల రెక్కల కష్టం, వారి త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు చారిత్రాత్మక మే డే స్ఫూర్తితో సబ్బండ కులాల కర్షక కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను,ఆదర్శవంతమైన పారిశ్రామిక విధానాలను అమలు కావాలని అన్నారు సింగరేణి, ఆర్టీసీ, భవన నిర్మాణ రంగం సహా పలు రంగాలకు చెందిన కార్మికులు, ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు, మేడే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గన్నేరం వసంత మాజీ సర్పంచ్ గోడిసేల జితేందర్ గౌడ్, మాజీ ఎంపీటిసి కరేద స్వప్న కరుణాకర్ రెడ్డి, నాయకులు మిసరగండ్ల అనిల్, లింగంపల్లి అనిల్, కౌటం రవి,ఈర దేవరాజు, మరియు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

### మేడే సందర్భంగా సీఐటీయూ డిమాండ్

**గోదావరిఖని మే 01 (ప్రజా తీర్పు):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పలు ప్రాంతాల్లో మేడే జెండాలను శుక్రవారం ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, కళ్యాణ్ నగర్, అడ్డగుంటపల్లి, సూర్యనగర్ ప్రాంతాల్లో కార్మికుల అడ్డాల వద్ద కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించే విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కార్మికులు రోజుకు 14 నుంచి 16 గంటలు పనిచేసే పరిస్థితులను ఎదుర్కొని, పోరాటాల ద్వారా ఎనిమిది గంటల పనిదినాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ హక్కులను తిరిగి హరించేలా 12 గం టల పనిదినం ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు మళ్లించడం వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోతాయని, ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. లేబర్ కోడ్లు అమలైతే సంఘాల ఏర్పాటు, సమ్మెల హక్కులు కూడా ప్రమాదంలో పడతాయని అన్నారు. కార్మికులు మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణ, కిషన్ నాయక్, రవీందర్, సారయ్య, శోభన్, శేఖర్, సునీత, శివకుమార్, ఉపేందర్, సతీష్, గణేష్, అంజయ్య, మల్లేష్, తిరుపతి, పరమేష్, కొమురయ్య, కుమార్, మధు, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లి సెంటర్లో కాచినపల్లి అమరవీరుల స్థూపం ముందు 140వ మేడేదినోత్సవం

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కామ్రేడ్ అశోక్ అన్న వర్గం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి) మే 01**

టేకులపల్లి :పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఊ క్లా, ఐ ఎఫ్ టి యు, రాష్ట్ర నాయకులు కా,,నెల్లూరి.నాగేశ్వరరావు, అఖిలభారత రైతుకూరి సంఘం జిల్లా కార్యదర్శి కోరం. గణేష్, సంయుక్త మండలాల ఎస్ డి ఎల్ సి నాయకులు పెనక. రామస్వామి నాయకత్వంలో మేడే దినోత్సవం. ఈ 140 వ మేడే దినోత్సవం ఆనాడు అమెరికా దేశం శ్రీకాకుళం నగరంలో అనేకమంది కార్మిక నాయకులు రక్త తరపనతో ఎరుపెక్కిన ఈ జెండా. రక్తంతో ఎరుపెక్కిన ఈ జెండా ద్వారానే 24 గంటల పని దినాలను రద్దుచేసి ఎనిమిది గంటల పనిని మనం పోరాడి సాధించుకున్నాం. ఒక్క ఎనిమిది గంటల పని దినమే కాదు కార్మికుల హక్కుల రక్షణకై చట్టాలను సాధించుకున్నాం. ఈ చట్టాల ద్వారా వేతనాలను పెంచుకున్నాం. దీర్ఘకాలిక ఉద్యోగ భద్రత సాధించుకున్నాం. విధుల్లో ఉన్న సమయంలో కార్మాగారాల్లో యాక్సిడెంట్ అయ్యి కాళు చేతులు విరిగిన ప్రాణం పోయినా వాటి కి ఆ ఆ చట్టాలు ప్రకారం, నష్టపరిహారం పొందాం కుటుంబంలో ఒక వ్యక్తికి దీర్ఘకాలిక ఉద్యోగ భద్రతను కాపాడుకున్నాం. అందుకే ఈనాడు మే డే సందర్భంగా కార్మికుల హక్కులకై చట్టాలకై పోరాడి అమరులైన నాయకులను స్మరించుకుంటూ ఈ మేడే దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఈ మేడే సందర్భంగా మన దేశ కార్మికులందరూ ఒక్క వేదికపైకి వచ్చి ప్రతినా బోనాల్సిన అవసరం మన ముందు చాలా ఉంది. ఈనాడు బిజెపి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి.కార్మికులకు ఉపయోగ లేనట్టి నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి ఉక్కు పాదంతో కార్మికులను వారి చట్టాలను హక్కులను కాలరాశి కార్పొరేట్ కంపెనీలకు ప్రైవేటు యజమాన్యానికి నాలుగు లేబర్ కోడులు ఉపయోగపడే విధంగా చట్టం చేసి పెట్టింది .కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేని లేబర్ కోడులను రద్దు చేయడానికి దేశంలోని కార్మికులందరూ రాజకీయాలకు అతీతంగా ఒక్క ఏజెండాతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమాలి నాయకులు బోడ నాగులు, రమేష్ మోతిలాల్,దళ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## మేడే 141వ కార్మిక దినోత్సవం

**(వి,వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 01**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 141 వ మేడే కార్మిక దినోత్సవాన్ని కామ్రేడ్ బాసెట్టి గంగారం లో విజ్ఞాన భవనంలో చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి, పతాకావిష్కరణ చేశారు పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ ఈరోజు చికాగో అమరవీరులు 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని కోసం తమ ప్రాణలు త్యాగశీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని దీనికి తాము వ్యతిరేకం అన్నారు. కార్మికుల హక్కుల కొరకు తాము పోరాటం చేస్తామని, ప్రజల జీవన విధానం పై భారాన్ని మోపే పద్ధతులను మార్చుకోవాలని ప్రజలకు అన్యాయం చేస్తే సహించబోమని, భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో వివిధ వార్డుల్లో తమ కామ్రేడ్స్ మేడే పతాకావిష్కరణ గావించారు. భగత్ సింగ్ విగ్రహం దగ్గర నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, రైల్వే స్టేషన్ లో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ. శాంతిఖనిలో గౌతూరి కిష్టయ్య ,తొమ్మిదవ వార్డు రైల్వేస్టేషన్లో అక్కేపల్లి బాపుగారు, 26 వార్డులో కాసిపేట స్వర్ణలత,పాత బస్టాండ్ లో బొల్లం తిలక్ అంబేద్కర్,అశోక్ నగర్ లో జూపాక కొమురయ్య, సింగరేణి హాస్పిటల్ లో శ్రీధర్, ప్రతావిష్కరణ చేశారు, సింగరేణి హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, జి,సీ మాణిక్యం,కొంకుల రాజేష్, కాసిపేట కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యవర్గ సభ్యులు మంతెన రమేష్, బియ్యాల ఉ పేందర్ గారు,బొంకూరి రాంచందర్, మహిళా సమఖ్య జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, నాయకులు స్వామి దాస్, రత్నం ఐలయ్య,రాజేందర్, మహేందర్ రెడ్డి,రాధాకృష్ణ, అందుకుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోయవద్దు

### ప్రయాణాలకు ఇబ్బంది కలిగించొద్దు రైతులకు ఎస్ఐ అశోక్ సూచన

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 01**



ఇల్లంతకుంట నుండి పొత్తుర్ వెళుతున్న క్రమంలో రహదారుల పై వరి ధాన్యం కుప్పలను పోసి వాటిచుట్టూ ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద బండరాళ్ళను చూసి మండల లోని అన్ని గ్రామాల ప్రజలకు ఇల్లంతకుంట మండల ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచన చేస్తూ రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున. రైతులు తాము పండించిన వారి ధాన్యం కుప్పలను రోడ్లపై పోసి రాసి కుప్పలపై నల్ల టార్పలిన్ కవర్లు కప్పి చుట్టూ పెద్దపెద్ద బండారళ్ళను వాటి పై పెట్టడం వలన రాత్రిళ్ళు రహదారులపై ప్రయానిస్తున్న వాహనదారులు బండరాళ్లను గుద్దుకొని పడిపోయి దెబ్బలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున రోడ్లు అన్నది ప్రయాణాలు చేయడానికే తప్ప వడ్లు అరబోయడానికి కాదని కాబట్టి రైతులకు కేటాయించిన ఐకెపి సెంటర్లలో మాత్రమే ధాన్యం పోసుకోగలరని రోడ్లపై పోయవద్దని తెలిపారు. ఎస్ఐ అశోక్ మరియు సిబ్బంది తో కలిసి స్వయంగా తీసి బండరాళ్ళను పక్కనవేశారు

## కంచర్లలో విద్యుత్ షాక్ సర్క్యూట్

**సిరిసిల్ల స్టాపర్, వీర్నపల్లి మే 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామ లో విద్యుత్ షాక్ సర్క్యూట్తో బస్టాండ్ వద్ద గల గుడిసెతో సహా చుట్టుపక్కల ఖాళీ పాలం కాలి బూడిద అయ్యాయి... అదేవిధంగా గ్రామపంచాయతీ సంబంధించిన బోరు మోటర్ సంబంధించిన వైరు పూర్తి గా కాలిపోయి పదివేల వరకు ఆర్థికంగా నష్టపోవడం జరిగింది.. అదేవిధంగా చాట్ల శంకర్ సంబంధించిన హోటల్ పూర్తిగా కాలిపోవడం జరిగింది... అతనికి 20 వేల రూపాయల నష్టం జరిగింది...చెలరేగిన మంటలను గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ మరియు గ్రామ సిబ్బంది మరియు రైతులు ఆర్పి వేయడం జరిగింది.... ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరడం జరిగింది...

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కరించాం..

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలి..
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 01**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ఆర్టీసీ కార్మికులు స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అనేక అవస్థలు పడ్డారని, కార్మికులు సమ్మె చేస్తే డిస్మిస్ చేస్తానని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లాలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన మే డే వేడుకల్లో మంత్రి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల సింగరేణి కార్మికుల పోరాట ప్రటిమ మరువలేనిదని మంత్రి అన్నారు. నాడు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం కనీసం చర్చలకు ఆహ్వానించలేదని మంత్రి అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసి కార్మికులు సమ్మె చేస్తే కేవలం మూడు రోజుల్లోనే కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఐదుగురు మంత్రులు 24 సంఘాల ప్రతినిధులతో చర్చించి సమ్మెకు ముగింపు పలికామని మంత్రి తెలిపారు. కార్మికుల న్యాయమైన పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఆర్ టి సి కార్మి కుల సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్ తోపాటు ఆర్టీసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి సొంతింటి కల సాకారం అయింది

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 01**



జగిత్యాల రూరల్ మండలం శుక్రవారం గొల్లపల్లే గ్రామ ఉపసర్పంచ్ ఏక్కల్ దేవి తిరుపతి గంగరాజు గార్లకు ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి,జాబితాపూర్ గ్రామానికి చెందిన లక్కం జల విజయ్ గార్ల కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపి,కానుకగా చీర ను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేద మధ్యతరగతి ప్రామాణికం.. గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇళ్లు,నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయం లో ఇళ్ల నిర్మాణాలు.. మాజీ ప్రధాని ఇందిరమ్మ కాలంలో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థ రూపుమాపారు. 2 ఎకరాలు ఉన్న అందరికి రైతు భరోసా నిధులు మంజూరు చేయటం జరిగింది.చిన్న సన్నకారు రైతులకు ఉపయోగంగా రైతు భరోసా నిధులు విడుదల. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,సర్పంచ్ ప్రకాష్, మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు,ఉప సర్పంచ్ మల్లేశం,మాజీ సర్పంచ్ బాల ముకుందం ,మల్లారెడ్డి,అంకం సతీష్ ,మాజీ ఎం పి టి సి శంకర్, రవీందర్ రావు,శాంతపు రావు,వి జయ్,కొమురయ్యా, ఎం పి ఓ రవి బాబు,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి సూర్య ప్రకాష్ మహేష్ రాజా గౌడ్ మహిపాల్ మహేష్ సంతోష్ రాజ్ కుమార్ అశోక్ తిరుపతి దనేశ్వర్ రావు వార్డ్ సభ్యులు రాజకుమార్, కందుల లాస్య శేఖర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 01**



కార్మికుల. హక్కులను,చట్టాలను కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలను గద్దె దించుదాం,బుద్ధి చెప్పుదాం సంఘటిత, అసంఘటిత కార్మికులమంతా ఐక్యంగా ఉద్యమిద్దాం, కార్మిక రాజ్యాన్ని స్థాపిద్దాం ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి, ఏఐసిటియు రాష్ట్ర నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల కన్నెపల్లి,తాండూర్ బెల్లంపల్లి మండలాల తో పాటు బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు ఎంసిపిఐ(యు)పార్టీ జెండా వద్ద, కన్నాల కొత్తబస్టాండ్ చౌరస్తాలో గల ఎంసిపిఐ(యు)పార్టీ అమరవీరుల స్థూపం,పార్టీ కార్యాలయం మరియు కన్నెపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 141వ మేడే సందర్భంగా ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి, ఏఐసిటియు రాష్ట్ర నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య( ఏఐఎఫ్డి డబ్ల్యు ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దుర్గ లక్ష్మి,కామెర పద్మ జెండాలను ఎగురవేసి కార్మికుల,కర్షకుల త్యాగాలను,పోరాటాలను, చికాగో నగరంలో 1886లో జరిగిన ఉద్యమాలను వివరిస్తూ కార్మికవర్గం ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని, కార్మిక చట్టాలను కాలరాస్తున్న,ఈదేశంలో వేలాది పరిశ్రమలను మూసివేస్తున్న,మోడీగారికి ప్రియమిత్రులైన ఆదాని,అంబాని గార్లకు అప్పగిస్తూ ప్రయివేటు పరం చేస్తున్న,కార్పోరేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న,నిరుద్యోగ సమస్యను దినదినము పెంచుతున్న ,ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని,కష్టజీవుల రాజ్యం కోసం కడవరకు పోరాడాలని,ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు)పార్టీ నాయకులు మహేష్,రాజశేఖర్, మల్లేష్, సతీష్,రాజ సులోచన,రాధ, అమర్త్య, రామకృష్ణ, దుర్గం రాజేశ్వరి, దుర్గం గంగక్క, మల్లేష్, జుమిడి రాజ్ కుమార్,ధర్మయ్య,రమేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకం అందించిన హెడ్ మాస్టర్ రేవతిదేవి

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 01**



రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్. ఎం రేవతి దేవి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ర్యాంక్ సాధించిన బి. వర్షిణి కి పది వేల రూపాయల నగదు బహుమతి తో పాటు పాఠశాలలో 500 మార్కులకు పైగా సాధించిన మరో నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏఏపిసి చైర్మన్ యం. లీలా, తాల్లాళ్లపల్లె సర్పంచ్ యం. కనకరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 01**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి,ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ 29వ వార్డ్ లో లబ్దిదారులు.లావణ్య-చుక్కయ్య,గార్ల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, వార్డ్ కౌన్సిలర్ పున్నం చంద్రు, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి. మరియు తదితరులు.



## యేసురత్నం స్మారక క్రికెట్ టోర్నమెంట్

**సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట మే 01 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం కీర్తిశేషులు కులేరి ఏసురత్నం స్మారక క్రికెట్ ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి హాజరై టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. శాంతి స్వరూపి ఏసుక్రీస్తు బోధనలు చేసి ఎనిమిది సంవత్సరాల క్రితం మరణించిన కులేరి ఏసురత్నం మరొక అర్థం క్రికెట్ ఫ్రెండ్ మ్యాచ్ నిర్వహించడం అభినందనీయమని.ఏసురత్నం చేసిన సేవలు క్రైస్తవ సమాజం మరిచిపోదని అన్నారు. ప్రతి సంవత్సరం యేసురత్నం స్మారక క్రికెట్ టోర్నమెంటును నిర్వహించాలని నిర్వాహకులు కులేరి బ్రదర్స్ నీ కోరారు. ఈ మ్యాచ్ లో కులేరి బ్రదర్స్ క్రికెట్ టీం వర్సెస్ ఎల్లారెడ్డిపేట మండల క్రిస్టియన్ యూత్ జట్లు తలపడగా కులేరి బ్రదర్స్ టీం ఘన విజయం సాధించింది. ఈ టోర్నమెంట్లో మెరుగైన ప్రతిభ కనబరిచి బ్యాటింగ్ లో అత్యధిక పరుగులు, బౌలింగ్ లో వికెట్లు తీసిన పాస్టర్ శేఖర్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది. క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన కులేరు బ్రదర్స్ టీంకు కప్పుతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కులేరి సమాధానం, పాస్టర్ ఏసుదాస్, పాస్టర్ రాజేష్, కులేరి ప్రేమ్ సాగర్, పాస్టర్ శేఖర్, కులేరి కిషోర్ కుమార్, శాంతి కుమార్, కొర్రి అనిల్ కుమార్, అశోక్, సింగారం మధు, బాబు, దేవరాజ్, కిషోర్, జస్టిన్, రవి, ఆశీర్వాదం, హరీష్, ఎల్లారెడ్డిపేట మండల క్రిస్టియన్ యూత్ సభ్యులు క్రీడాకారులు కులేరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మే డే సందర్భంగా బోయిన్‌పేట్ కార్మికులను ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ శ్రీలత క్రాంతి

**మంథని, మే 01 (ప్రజా తీర్పు)**

ప్రపంచ మే డే జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బోయిన్‌పేట్ 6వ వార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బోయిన్‌పేట్ 6వ వార్డుకు నిరంతరం సేవలు అందిస్తూ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికులను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి, వారి సేవలకు గుర్తింపుగా షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎదుటివారి కష్టాన్ని దోచుకునే పరిస్థితులు ఉన్న ఈ కాలంలో కూడా ఎలాంటి కల్మషం లేకుండా నిరంతరం సేవలు చేస్తున్న ప్రతి కార్మిక సోదరుడు, సోదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి శ్రమతోనే ప్రతి రంగం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బోయిన్‌పేట్ ప్రాంతానికి సేవలు అందిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రాంత పరిశుభ్రత, అభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాల్లో కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కార్మికులు పాల్గొన్నారు.



## మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, మే 01 (ప్రజాతీర్పు)**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని మంత్రి అభినందించారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మంథని పట్టణంలో పనిచేస్తున్న కార్మికుల్లో ఇల్లు లేని వారికి గుర్తింపు ఇచ్చి, వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## దేశం ఏదైనా కార్మికులే జీవనాధారం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 01**

భైంసా పట్టణం లోని ఐలమ్మ గద్దె వద్ద జన సేన పార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ,మేడే కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టడం సరైంది కాదు. ఇది ప్రతి కార్మికుడి దృఢ సంకల్పం, ఎంతో మంది ప్రాణత్యాగాల నుంచి కేవలం వారి హక్కుల కోసమే ఉద్భవించింది.ముఖ్యంగా మన చుట్టూ ఉండే కార్మికులంటే చాలా మందికి చిన్నచూపు వారే లేకపోతే ఇంతటి ప్రశాంతమైన జీవితం సిద్ధించేది కాదు.నిద్ర లేవక ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు, ఆటో కార్మికులు,తదితర కార్మిక వర్గం మానవుడి సౌకర్యవంతమైన జీవితంలో సమాజ గతిని పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గం. అయితే ఎన్నికల ముందు వారికి ఇచ్చే హామీలేవీ నెరవేరడం లేదు.హక్కులుకాపాడుకోవడం కోసం మళ్ళీ పోరాటం చేయవలసిన అవసరం వుంది.మే1న జరిగిన కాల్పుల్లో ప్రాణాలు వదిలిన వీరుల త్యాగం 'మేడే' కి పునాది వేసిందని గుర్తుచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సుంకేటపోశెట్టి, శ్రీను, రాజు, అక్రం, భూమేష్, భోజన్న, దేవన్న, ముత్యం తదితరులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి), మే 01:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ శిక్షణ శిబిరం మే 01 నుండి 31 వరకు నిర్వహించబడుతుందని, శిబిరంలో విద్యార్థులకు అథ్లెటిక్స్ కు సంబంధించిన వివిధ రకాల ఈవెంట్స్ కు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు కావలసిన సాధనతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అథ్లెటిక్స్ క్యాంపు కోచ్ బైకని కొమురయ్య పేర్కొన్నారు. మండలంలోని క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులంతా వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారెపల్లి కృష్ణారెడ్డి, క్రీడాకారులు మారపెల్లి శ్రీనివాసరెడ్డి, మారేపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాల సందర్శన

- తప్ప తాలు పేరుతో వరి ధాన్యం కటింగ్ పెడితే మిల్లులను సీజ్ చేపిస్తాం
- పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 01**



జగిత్యాల జిల్లాపెగడపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం రోజున మార్కెట్ యార్డులో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూ వరి ధాన్యం తప్ప తాలు పేరుతో కటింగ్ పెట్టి రైతులను ఇబ్బంది పెడితే తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో సివిల్ సప్లై ఆఫీసర్ మరియు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి అలాంటి మిల్లులను సీజ్ చేపిస్తామని అన్నారు అదేవిధంగా రేవంత్ రెడ్డి గారి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు రైతులను కొనుగోలు నిర్వాహకులు గాని మిల్లర్లు కానీ ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని వరి ధాన్యం మంచిగా ఉన్న తప్పతాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని ఇక మీదట అలాంటి ఇబ్బందులకు గురి చేస్తే బాగుండదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ నాయకులు వంశీధర్ రావు ఎల్లయ్య మక్కపల్లి మల్లేష్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సీఈవో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

- కార్మికులు తమ వృత్తులలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 01 (ప్రజాతీర్పు ):**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ అభివృద్ధికి కార్మికులే ఛోదక శక్తి అని అన్నారు. కార్మికులు అందరూ తమ తమ వృత్తులకు సంబంధించి నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల, ఉన్నతిసాధించగలుగుతారని వివరించారు. ప్రతి ఒక్కరూ కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్మికులకు, ప్రభుత్వాలు అమలుపరుస్తున్న పథకాలు పొందాలని చెప్పారు. నైపుణ్యాలు ఉన్న కార్మికులకు విదేశాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని.. కార్మికులు తదనుగుణంగా ఆలోచన చేసి అవకాశాలు అందిపుచ్చుకోవాలని వివరించారు. ప్రభుత్వాలు కూడా కార్మికుల్లో నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణలు ఇస్తున్నాయని, కార్మికులు వాటిని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ "అచీవ్మెంట్స్, ఆక్టివిటీస్" బుక్ లెట్ ఆవిష్కరించారు. పలువురు కార్మికులకు జ్ఞాపికలు అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం అధికారులు, కార్మికులు కలెక్టర్ కు జ్ఞాపిక అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్మికదినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ (కిషోర్) కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యం రెడ్డి, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, కోటిరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల భరోసా కార్యక్రమం ద్వారా చిన్నారుల అనారోగ్య సమస్యలకు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 01 (ప్రజాతీర్పు)**

శారీరక ఎదుగుదల ఉన్న చిన్నారుల అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం బాల భరోసా కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో, "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బాల భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎదుగుదల నెమ్మదిగా ఉన్న చిన్నారుల ఆరోగ్య ఉన్నతికి బాల భరోసా కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ బాల భరోసా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడిలలో చేరిన విద్యార్థుల్లో ఎదుగుదల లోపాలు గుర్తించిన వారిని బాల భరోసా కేంద్రాల్లో చేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ వారికి అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు అందించడం ద్వారా వారికి స్వాంతన కలుగుతుందన్నారు. అలాగే, ఒకవేళ ప్రత్యేక ఉత్తమ వైద్య సేవలు అవసరమైతే వారికి, పై ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు, ఎదుగుదల లోపాలు తొందరగా గుర్తించగలిగితే త్వరితగతిన ఆరోగ్యవంతులుగా అవ్వగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి వినూత్న, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంఓ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్‌లో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు - వైభవంగా కళ్యాణం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే 01**

మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గోని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్, మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి, ఆలయ ఈవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేటి శుక్రవారం స్వామివారి కళ్యాణం ఎంతో ఘనంగా అశేష భక్తజన సంద్రంలా కన్నుల పండుగ జరిగింది. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు ఉదారి వెంకటేష్ ముదిరాజ్, మెడగొని ఆంజనేయులు ముదిరాజ్, బండారి సుధాకర్, కంతి లావణ్య, మాజీ సర్పంచి దేశం బాలరాజ్ గౌడ్, కొర్రెముల మాజీ సర్పంచి ఓరుగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఉదారి వేణుగోపాల్ ముదిరాజు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నీరుడి అశోక్, మాజీ ఎంపీటీసీ నీరుడి రామారావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ మెంబరు రేసు లక్ష్మారెడ్డి, బుర్ర కల్పన వెంకటేష్, పోచారం మాజీ వార్డ్ కౌన్సిలర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి, ఆకిడి బాల్ రెడ్డి, తదితర నాయకులు, చుట్టుపక్కల గ్రామాల, పట్టణవాసులు కలిసి అశేష భక్తజన జనసంద్రంలా తలపిస్తూ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ సీఐ కనకయ్య గౌడ్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఆర్సి పెంపు పట్ల ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన సంబరాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

- పిఆర్సి పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ కార్మికులు సి. ఎం చిత్రపటానికి పాలాభిషేకం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 01**



ఇల్లందు :ఆర్టీసీ ఉద్యోగుల కోసం ప్రాణాలను త్యాగం చేసిన శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళి ఘటించిన ఎమ్మెల్యే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 51 రోజులు సమ్మె చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవు మన ప్రజా ప్రభుత్వంలో రెండు రోజులకే కార్టిసి కార్మికుల సమస్యల పరిష్కరించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది ఎమ్మెల్యే కనకయ్య ప్రపంచ కార్మికుల దినోత్సవం సంధర్భంగా ఆర్టీసి కార్మికులతో సంబురాలు జరుపుకోవడం సంతోషకరం కార్మికులకు, కర్షకులకు, బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీఆర్టీసి కార్మికుల,వారి కుటుంబ సభ్యుల భాధ్యత కాంగ్రెస్ పార్టీ తమ భాధ్యతగా భావించడం అభినందనీయం.ఆర్టీసి కార్మికుడు శంకర్ గౌడ్ ప్రాణ కోల్పోవడం చాలా దురదృష్టకరంగత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోసుమారు40నుండి50మంది చనిపోయిన వారి డిమాండ్ లను పరిష్కరించలేఆర్టీసి కార్మికుల డిమాడ్లను పరిష్కరించేందుకు కృషి చేసి ముఖ్యమంత్రి కి రవాణా శాఖ మంత్రి కి ఇల్లందు డిపో నుండి ఆర్టీసి కార్మికుల పక్షాన హృదర పూర్వక ధన్యవాదములు తెలియచేస్తున్నా.ఆర్టీసి కార్మికులకు ప్రభుత్వంచేస నమేలును ప్రజలకుతె లియచేయాలి. ప్రపంచకార్మికుల దినోత్సవంసందర్భంగా ప్రజా ప్రభుత్వం ఆర్టీసి కార్మికుల పిఆర్సి పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇల్లందు డిపో నందు ఆర్టీసి కార్మికులునిర్వహించిన వేడుకలోముఖ్యఅతిధిగాపాల్గోని, శంకర్ గౌడ్ కి నివాళి ఘటించి, ముఖ్యమంత్రి చిత్ర పటానికి ఆర్టీసి కార్మికులతో కలిసి పాలాభిషేకశీచేసిన ఇల్లందు శాసన సభ్యులుకోరం కనకయ్య వారి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు పురపాలకం చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియేల్ ఇల్లందు పురపాలకం మాజీ చైర్మెన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదలపల్లి అనసూర్య, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, పురపాలకం కోఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి, కౌన్సలర్స్ సైదిమియా,అజ్మీర వంశీ, చిల్లా విజయభారతి శ్రీనివాస్, నీరుడు ఉపేంద్ర, ఎండి జాఫర్, కొర్లపాటి కిరణ్, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, వల్లాల మంగమ్మ, మెచ్చా సాయమ్మ, ధనసరి స్రవంతి,నాయకులు బోళ్ళ సూర్యం, పూనెం సురేందర్, సుదర్శన్ కోరి, కొక్కు నాగేశ్వరరావు, కునుసోత్ రాము,కాకటి భార్గవ్,అరెం కిరణ్, మూతి క్రిష్ణ, ధారవత్ తులిశ్యా, మూడు రవి, జిల్లా నేతలు, ఆర్టీసి కార్మికుల తదితరులు పాల్గోన్నారు




## మేడే సందర్భంగా ఐఎఫ్‌టీయూ జెండాల ఆవిష్కరణ

లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్

**గోదావరిఖని, మే 01 (ప్రజా తీర్పు):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం మేడే జెండాలను ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ జెండా ఎగురవేయగా, బొగ్గు గనుల వివిధ ఇంక్లైన్‌లు, కాలనీలు, బస్తీలలో మొత్తం 16 చోట్ల జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ. కృష్ణ మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం కోసం జరిగిన హే మార్కెట్ ఉద్యమం కార్మికుల పోరాటాలకు దారితీసిందని గుర్తుచేశారు. ఆ పోరాటాల్లో కార్మిక నాయకులు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పనిదినం అమలులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారం, పని గంటల పెంపు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను దెబ్బతీసే విధంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.

కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టాలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.30 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని కోరారు. మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేష్, యు. ప్రభాకర్, ప్రేమ్ కుమార్, కంపెల్లి మల్లేశం, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కోట లక్ష్మి, శివరాత్రి కొమరయ్య, ఇనుముల బానయ్య, సమ్మయ్య, దుర్గ, మధుర, డి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెగ్యాం ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఉత్తమ అవార్డు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)మే 01:**



మే డే సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఉపాధి హామీ పనుల్లో విశేష కృషి చేసి, గ్రామ ప్రజలకు ఎక్కువ పనిదినాలు కల్పించినందుకు గాను వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్కటూరి తిరుపతికి ఉత్తమ అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తిరుపతి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తిరుపతికి అభినందనలు తెలిపారు.



## మేడే సందర్భంగా సీపీఎం జెండాల ఆవిష్కరణ

**గోదావరిఖని, మే 01 ( ప్రజాతీర్పు):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయం, మల్లు స్వరాజ్యం కాలనీలో శుక్రవారం మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎ. మహేశ్వరి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులపై ఆర్థిక భారం పెంచుతూ పేదల జీవనోపాధిని దెబ్బతీస్తోందన్నారు. ఉపాధి హామీ పనులు అందకుండా చేయడం, రైతులకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక పోరాటాల ఫలితంగా సాధించిన ఎనిమిది గంటల పనిదినాన్ని తొలగిస్తూ 12 గంటల పనిదినం అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు మళ్లించడం వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోతాయని, కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని తెలిపారు. ఈ లేబర్ కోడ్లు అమలైతే కార్మిక హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. కార్మికులు, ప్రజలు ఈ పరిస్థితులను గ్రహించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, నాయకులు నెర్వట్ల నర్సయ్య, దీప, రాజ్యలక్ష్మి, రమ, నర్సమ్మ, వాసవి, శివకుమార్, సతీష్‌కుమార్, గణేష్, పీర్ మహ్మద్, కృష్ణ, ఉపేందర్, పరమేష్, అంజయ్య, మల్లేష్, తిరుపతి, కొమురయ్య, కుమార్, మధు, రవి, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**(నారు కట్ల మధు, ప్రజా తీర్పు రాజన్నసిరిసిల్ల జిల్లా) మే 01**



చందుర్తి మండలం, అనంతపల్లి గ్రామం లో.... శ్రీ సీతా రామ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆ సీతారాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీ ఫైబర్ నెట్ సూపర్ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థుల ప్రతిభను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, మే 01 (ప్రజాతీర్పు)**

మంథనిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ ఫైబర్ నెట్ ద్వారా నిర్వహిస్తున్న సూపర్ సమ్మర్ క్యాంప్‌ను మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి వారు నేర్చుకుంటున్న సాంకేతిక అంశాలు, రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న సూపర్ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థుల్లో కనిపిస్తున్న సృజనాత్మకత, కళాత్మకత, కొత్త ఆలోచనలు చూసి భవిష్యత్తులో వారు గొప్ప ఇంజనీర్లుగా ఎదుగుతారని మంత్రి అన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో రోబోటిక్స్‌కు అధిక ప్రాధాన్యం ఉందని, రోబోటిక్స్ ద్వారా ఆటోమేటిక్ సెన్సార్ ఆధారంగా మూన్ ల్యాండింగ్ యంత్రాన్ని చిన్నారులు మూడు రోజులుగా తయారు చేయడం అభినందనీయమన్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఈ చిన్నారులు ఇలాంటి ప్రాజెక్టును రూపొందించడం తాము కూడా ఊహించలేదని పేర్కొన్నారు. టీ ఫైబర్ నెట్ ద్వారా ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి,



సుల్తానాబాద్, మంథని ప్రాంతాల్లో పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 350 మంది విద్యార్థులు ఈ క్యాంపుల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని చెప్పారు. క్యాంపులకు విద్యార్థులు ఆసక్తిగా రావడం, తల్లిదండ్రులు సహకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను శక్తివంతంగా ముందుకు నడిపించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# బాలల భవిత.. అభివృద్ధికి భరోసా

- ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు
- విద్య, వైద్యం అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 01**



బాలల భవిత అభివృద్ధికి ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా బాల భరోసాపై వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఈఐసీ కేంద్రంలో 85 మంది పిల్లలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పిల్లలకు చికిత్స అందిస్తుండగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో అరైవ్.. అలైవ్ కింద రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారని గుర్తు చేశారు. డ్రైవర్లకు వైద్య, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. విద్య, వైద్యం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. త్వరలో ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ ఇతర ఆసుపత్రుల పరిధిలో అధునాతన వైద్య సేవలు, నూతన బెడ్లు అందు బాటులోకి రానున్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఆరోగ్యం సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ఒక్కో వారం ఒక్కో కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు జిల్లాలో అందుతున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు, అనారోగ్య బాధితులకు వైద్య సేవలు పొందేందుకు ఎల్ఓసీలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. వేములవాడ, ఏరియా ఆసుపత్రి, హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో మాత్రమే మోకాళ్ల ఆపరేషన్లు జరుగుతు న్నాయని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి కావలసిన వైద్య పరీక్షల యంత్రాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే వారికి ప్రేమ, గౌరవంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. 5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, డీఐఓ నాగేంద్రబాబు, వైద్యులు సంపత్ కుమార్, దివ్య, నయీమా, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ గర్ల్స్ పాఠశాల విజయ దుందుభి

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మే 01**

వేములవాడ పట్టణం లోని పి ఎం శ్రీ జెడ్ పీ హెచ్ ఎస్ గర్ల్స్, వేములవాడ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఏఏ పిసి. చైర్మన్, పాఠశాల సిబ్బంది. పదవ తరగతి ఫలితాలలో పి ఎం శ్రీ జెడ్ పీ హెచ్ ఎస్ గర్ల్స్, వేములవాడ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని ప్రధానోపాధ్యాయులు భూక్యా బన్నాజీ పేర్కొన్నారు. ఈ సంవత్సరము 86 మంది విద్యార్థులు హాజరు అవ్వగా 80 మంది విద్యార్థుల అత్యుతమ మార్కులు సాధించారు అని అన్నారు. 93% ఉత్తిర్నత సాధించారాని తెలిపారు. ఆర్.వైష్ణవి 538 మార్కుల తో ప్రథమ స్థానం సాధించగా, ఇంకా 9 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు 30 మంది 400 కంటే పైగా మార్కులు సాధించారు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో అన్నీ సౌకర్యాల తో మెరుగైన విద్య ను అందిస్తున్నామని, అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి బడులను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను సన్మానించి, అభినందించారు, కార్యక్రమం లో ఏ ఏ పి సి చైర్ పర్సన్ అఖిల, ఉపాధ్యాయులు కృష్ణ, హరికృష్ణ, యాదగిరి,మాధవి,రాధిక, సవిత, బాబురాజు. తదితరులు పాల్గొన్నారు.



# మే డే స్పూర్తితో నూతన పోరాటాలకు నాంది పలుకుదాం.. సీ ఐ టి యు

**(దండే భూమన్న ప్రజాతీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 01**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆయా గనులపై ఇట్ సెక్రటరీల ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ మందమర్రి ఆఫీసులో అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఎర్రజెండా లను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వా. వెంకట స్వామి, అల్లి.రాజేందర్ లు మాట్లాడుతూ చికాగో నగరంలో పనిగంటల తగ్గింపు కొరకై పెద్ద ఎత్తున చేసిన ఆందోళనలో చనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డను జెండాగా చేసి ఎగురవేయడం జరిగిందని ఆ రోజునే నేటి కార్మిక దినోత్సవంగా సిద్ధాంతాలు వేరైనా అన్ని కార్మిక సంఘాలు ఎర్ర జెండాను ఎగరవేసి అమరవీరులను స్మరించుకుంటారన్నారు. ఆనాటి ఎనిమిది గంటల పని విధానాన్ని మార్పు చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం 12 గం.ల పని విధానాన్ని తీసుకువచ్చిందని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక నిర్ణయం అని దీన్ని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఇప్పటికే కలిసికట్టుగా సమ్మె చేసిన కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకపోవడం సరైనది కాదని రాష్ట్ర ప్రభుత్వం ఈ పని గంటల పెంపును మరియు లేబర్ కోడులను అమలు చేయబోమని కేంద్ర ప్రభుత్వానికి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు ఎప్పుడు కార్మికుల మేలు కోరే విధంగా ఉండాలని, కానీ నేడు కొన్ని కార్మిక సంఘాలు తమ మాతృ సంస్థలైన పార్టీల నిర్ణయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని, దాని వల్ల కార్మికుల హక్కులకు భంగం కలిగే అవకాశం ఉన్నదన్నారు. భవిష్యత్తులో కాలంలో అన్ని కార్మిక సంఘాలు లేక తాటిపైకి వచ్చి ప్రభుత్వాలు యాజమాన్యాలపై పోరాడి ఉన్న హక్కులను సాధించుకోవాలని కార్మికుల హక్కుల కోసమే కాకుండా సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులు కార్మిక సంఘాలపై ఉన్నదని, తమకు అన్నం పెట్టే సంస్థలను కొరకు కార్మికులు శక్తి వంచన లేకుండా కష్టపడి అభివృద్ధిలోకి తీసుకొని వస్తుంటే పాలకులు నిర్లక్ష్యంతో ఆయా సంస్థలను ఆర్థికంగా నిర్వీర్యం చేస్తూ భవిష్యత్తు లేకుండా చేయడంలో నిమగ్నమవుతున్నారని తెలిపారు. అందుకే ఆనాటి చికాగో అమరవీరులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో కొత్త పోరాటాలకు రూపకల్పన చేసి కార్మికులందరినీ ఐక్యం చేయాలని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల.ప్రవీణ్, దెబ్బటి.శ్రీనివాస్ అసిస్టెంట్ సెక్రటరీ జోరుక.వెంకటేష్, చీఫ్ ఆర్గనైజర్ రామగిరి. రామస్వామి, పిట్ సెక్రటరీలు, సోషల్ మీడియా ఇన్చార్జ్ లు భరత్, కల్వల. శ్రీనివాస్, మరియు అన్ని గనుల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మే 6న మెగా జాబ్ డ్రైవ్

## 68 సంస్థలతో 3,439 ఉద్యోగాలు అందుబాటులో

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాపర్), మే 01:**



జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం ఆధ్వర్యంలో మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. వెంకట పద్మ ఏసీ ఫంక్షన్ హాల్ (ఆర్టీఓ కార్యాలయం ఎదురుగా)లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌లో సుమారు 68 సంస్థలు పాల్గొననున్నాయని, మొత్తం 3,439 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. టెలికాం, కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్, బీపీఓ, సేల్స్, మార్కెటింగ్, డిజిటల్ సేవలు, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు.జిల్లాలోని యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ పొందిన యువత ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఇప్పటికే మంచి ఉద్యోగాలను సాధించడం ఆనందకరమని అన్నారు.ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర అర్హతలు కలిగిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ బయోడేటాలతో హాజరుకావడంతో పాటు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకుని దరఖాస్తు చేయాలని సూచించారు.యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.



# కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ పరిశీలన

## గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని రైస్ మిల్లులో తనిఖీ

**సిరిసిల్ల స్టాపర్ గంభీరావుపేట/ ఎల్లారెడ్డిపేట, మే 01 (ప్రజా తీర్పు)**

గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. అనంతరం గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ లోని శ్రీ సాయి ఇండస్ట్రీస్ మిల్లులో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు పంపాలని సూచించారు. పరిశీలనలో తహసీల్దార్లు మారుతి రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట కాకతీయ హైస్కూల్లో

## పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం

**కూకట్పల్లి, మే 01 (ప్రజాతీర్పు):**



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పుడూ ముందుండి తనకంటూ ఒక ప్రత్యేక సత్తా చాటిన జగద్గిరిగుట్ట కాకతీయ టెక్నో స్కూల్లో ఈ సారి చరిత్రలో మొదటిసారి గా 583 మార్కులు సాధించి తన ప్రతిభను చాటిన విద్యార్థిని దొగిపర్తి దేదీప్య. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచి 583 మార్కులు సాధించిన డోగిపర్తి దేదీప్య ను వారి తల్లిదండ్రులు డోగిపర్తి శ్రీనివాస్ నాగమణి లను, ద్వితీయ స్థానంలో నిలిచి 561 మార్కులు సాధించిన పద్దాని వెన్నెల వారి తల్లిదండ్రులు పద్దాని జనార్ధన్ నిర్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరంతరం అధ్యాపకుల కఠోర శ్రమ విద్యార్థుల కృషి పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పూర్తిస్థాయి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని భవిష్యత్తులో సాధించే ఘనవిజయాలు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడతాయని అటువంటి భవిష్యత్తు వారికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి తిరుపతి రావు,ఎ రామేశ్వర్ రావు, పి.సురేష్, ఎస్ శ్రీధర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి.పరమేశ్వరి, పి.కవిత ఎం.దుర్గా భవాని, మేరీ,విజయలక్ష్మి, ఆనంద్ మదిలెట్టి, సింధూర్ ప్రబంధన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్పూర్తితో పోరాడుదాం

కొండు బానేష్, సిపిఐ తాండూర్, మండల కార్యదర్శి,

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 01**




మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని భగత్ సింగ్ భవన్ ముందు 141 వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ సీనియర్ నాయకురాలు దాసరి లక్ష్మి, అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులతో ర్యాలీగా బయలుదేరి ఐబి చౌరస్తా వరకు నిర్వహించారు, నాడు చికాగో ఎగిరిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజ పరిచే పోరాటంలోకి మరింత ముందుకు నడిపించింది 1886 కు ముందు ప్రపంచవ్యాప్తంగా 18 , గంటలు, 16 గంటల పని విధానాలు అమలులో ఉండేది యజమానులు కార్మికులు శ్రమను దోచుకునేవారు, ఈ దోపిడీ విధానం పోవాలంటే ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారు, అమెరికా దేశంలో చికాగో నగరంలోని గడీలలో కార్ఖానాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ధర్నా మొదలుపెట్టారు, ఈ నేపథ్యంలో అక్కడ యజమానులు భూస్వాములు కలసి కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారిని పొట్టన పెట్టుకున్నారు, వందలాది మంది కార్మికులను అక్కడే భూస్వాములు చంపివేశారు, ఆ రక్తపు మడుగులోంచి కార్మికుల్లో ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగురవేశారు, ఆనాటి నుంచి మే 1, నుంచి 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చింది, మే డే రోజంటేనే కార్మికుల పండుగ అన్ని వర్గాల కార్మికులు ఎంతోఉత్స వాళ్లను జరుపుకుంటారు, కార్మిక ఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చే క్రమంలో ప్రాణాలను కోల్పోయిన అమరులను తలుచుకొని వారి జ్ఞాపకాలను పంచుకుంటారనీ మే డే విశిష్టతను కొనియాడారు, దేశంలో ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పది గంటల పని దినాన్ని అమలు చేస్తామన్నదని నిన్ను పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేశారని, దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులు ఐక్యమై కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించిన రోజునే కార్మికుల నిజమైన మేడే అని ఆయన అన్నారు,



## భద్రాచలం త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం రిపోర్టర్ ) మే 01**

త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కె దర్శిని 579/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచింది. అదేవిధంగా పి. హర్షిణిప్రియ 574/600, ఎ.మనోహర్ రెడ్డి 572/600 ,ఛూా జి పి ఎల్. అక్షయ 570/600 మరియు వి.సాయి సిరి 570/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 82 మందికి గాను 51 మందికి పైగా 500 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకటరావు టాప్ ప్లేస్ లో నిలిచిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లిదండ్రులకు , బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు ,ఈ ఘనవిజయానికి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సురేష్ , సందీప్ , తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 140 వ మే డే ఉత్సవాలు

### మే డే స్ఫూర్తి తో విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడుదాం అని ప్రతిజ్ఞ

**(దండే భూమన్న , ప్రజాతీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 01**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ లో ప్రపంచ కార్మికుల దినోత్సవమైన 140 వ మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికన్న ముందు చికాగో అమర వీరులు చిందించిన రక్తం నుండి ఆవిర్భవించిన ఎర్ర జెండా ను విశ్రాంత సంఘం నాయకులు ఎగురవేసి మే డే వర్ధిలాలి అని , చికాగో అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ మే డే స్ఫూర్తి తో గత 25 సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ బొగ్గు పెన్షన్ 50 శాతం పెంపుదలకు , ఙూ=మీా హెల్త్ కార్డ్ పై 25 లక్షల వైద్య సౌకర్యాల కై , 2017 నుండే పెరిగిన గ్రాడ్యూటీ 20 లక్షల సాధన కై రాజకీయాలకు అతీతంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పోరాటాలు చేసి మన హక్కులు సాధించుకోవాలని మే డే సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా సింగరేణి కి బకాయిలు పడ్డ 50 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, నూతన అండర్ గ్రౌండ్ బావులను ప్రారంభించాలని , నిలిచిపోయిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలని , మారుపేర్లను సరిచేయాలని , సొంత ఇల్లు లేని విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి కానీ ప్రభుత్వం కానీ 200 గజాల స్థలాన్ని కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న 350 మంది డిపెండెంట్ లకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యన్ని డిమాండ్ చేసినారు.

## చార్ధామ్ యాత్రకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ సూచనలు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాపర్), మే 01:**



చార్ధామ్ యాత్రకు వెళ్లే యాత్రికులు తప్పనిసరిగా ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. చార్ధామ్ యాత్రలోని పుణ్యక్షేత్రాలు హిమాలయ పర్వత ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 2700 మీటర్లకు పైగా ఎత్తులో ఉన్నందున, తీవ్రమైన చలి, తక్కువ ఆక్సిజన్, తక్కువ గాలి పీడనం వంటి పరిస్థితులు యాత్రికులకు ఇబ్బందులు కలిగించే అవకాశముందని తెలిపారు. కాబట్టి యాత్రకు ముందు సరైన ప్రణాళిక, శారీరక సన్నద్ధత అవసరమని పేర్కొన్నారు.ప్రయాణానికి ముందు కనీసం వారం రోజులపాటు శరీరాన్ని అలవాటు చేసుకునేలా ప్రణాళిక చేసుకోవాలని, రోజూ నడక, శ్వాస వ్యాయామాలు చేయాలని సూచించారు. 55 ఏళ్లు పైబడిన వారు, గుండె జబ్బులు, ఉబ్బసం, రక్తపోటు, మధుమేహం ఉన్న వారు ముందుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.యాత్రకు వెళ్లే వారు వెచ్చని దుస్తులు, వర్షపు రక్షణ సామగ్రి, ప్రాథమిక ఆరోగ్య పరికరాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఇప్పటికే అనారోగ్య సమస్యలు ఉన్నవారు తమ మందులు, వైద్యుల వివరాలు వెంట ఉంచుకోవాలని చెప్పారు.యాత్ర సమయంలో ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలని, రోజుకు కనీసం రెండు లీటర్ల నీరు త్రాగాలని సూచించారు. ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాలను గుర్తించి, అవసరమైతే వెంటనే సంప్రదించాలని పేర్కొన్నారు.ఛాతీ నొప్పి, శ్వాసలో ఇబ్బంది, మైకం, వాంతులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 104 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు.గర్భిణీలు, వృద్ధులు, అధిక బరువు ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మద్యం, ధూమపానం, నిద్రమాత్రలు వంటి వాటిని పూర్తిగా నివారించాలని పేర్కొన్నారు.యాత్రికులు జాగ్రత్తలు పాటిస్తే సురక్షితంగా యాత్ర పూర్తి చేసుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ తెలిపారు.

## కార్మిక చట్టాల పునర్దన కోసం

# మే డే స్ఫూర్తితో పోరాటాలు

- మోదీ హయాంలో కొనసాగుతున్న కార్మిక నిర్బంధకాలం
- సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్
- మతం పేరుతో కార్మికులను విభజించి హక్కులను కాజేస్తున్న మోదీ
- సిఐటీయు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం రిపోర్టర్ ) మే 01**




కేంద్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టాక కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను మోదీ కాలరాశారని సిఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాల పునర్దన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏ జె రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం 140 వ మే డే ఉత్సవాలను పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక చందర్రావు భవనంలో సిఐటీయు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన కార్మిక సదస్సులో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. మేడే 140 సంవత్సరాల చరిత్రలో ఇంత నిర్బంధం ఎప్పుడు ఎవరు చూసి ఉండరని అన్నారు. చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికులు స్వేచ్ఛగా కార్మిక దినోత్సవం కూడా చేసుకోకుండా మోడీ నిరంకుశంగా అడ్డుపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పయనిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి కార్మికులతో 12 గంటల ఎట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. చికాగో నగరంలో ఎనిమిది గంటల పని కోసం కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నారని వారి స్ఫూర్తితోనే మేడే ఆనాడు ప్రారంభమైందని గుర్తు చేశారు. మరోసారి మే డే స్ఫూర్తితో నిరంకుశ మోడీ సర్కార్ కి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మతం పేరుతో కార్మికులను విభజించి హక్కులను కాజేస్తున్న మోదీ

**సిఐటీయు సీనియర్ నాయకులు ఏం బి నర్సారెడ్డి**

కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించకుండా మతం మత్తు జల్లి కార్మికులను మతం పేరుతో విభజించి కార్మికుల హక్కులను మోది కాజేస్తున్నారని నర్సారెడ్డి ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తుల కోసమే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని నీ తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మిక సమస్యలపై ప్రశ్నించేందుకు యూనియన్ లేకుండా చేసి శ్రమ దోపిడీకి మోడీ పాల్పడుతున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వత్తాసుపలకటం దుర్మార్గమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మోడీ తీసుకు వచ్చిన కోడ్లను అత్యంత వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. హక్కులను కోల్పోతే కార్మిక తిరుగుబాటు తప్పదని ఆ తిరుగుబాటులో మోడీతో పాటు ఆయనకు భజన పలుకుతున్న అన్ని బూర్జువ పార్టీలు కార్మిక ఆగ్రహానికి గురి అవ్వటం ఖాయమని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా నాయకులు గడ్డం స్వామి కొలగాని రమేష్ నకిరేకంటి నాగరాజు పారెల్లి సంతోష్ కుమార్ డి రామకృష్ణ లక్ష్మణ్ చంద్ర లీల శివకుమారి తదితరులు పాల్గొన్నారు. మే డే సందర్భంగా పట్టణంలోని అన్ని కార్మిక కూడళ్ల వద్ద సిఐటీయు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలను నిర్వహించారు ఆటో కార్మికులు పళ్ళ వర్తక సంఘం నాయకులు షాప్ ఎంప్లాయిస్ చిన్నపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు ఇండస్ట్రియల్ కార్మికులు ముఠా సంగాల కార్యకర్తలు మేడే ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.

**సిపిఐఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు**

సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే రాజుపేట లో జెండా ఆవిష్కరణ జరగగా అనంతరం ఎంపీ కాలనీ అశోక్ నగర్ కాలనీ కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ భూపతి రావు కాలనీ ముదిరాజ్ వీధి రామాలయం సెంటర్ సుభాష్ నగర్ తదితర ప్రాంతాలలో సిపిఐ ఎం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ అన్ని కార్మిక వాడలలో మేడే ఉత్సవాలను సిపిఎం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాలలో ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు బాగుంటేనే దేశం బాగుంటుందని కార్మికుల శ్రమతోనే దేశ పునాదులు నిర్మించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి కుంజా శ్రీను ఉస్తెల జ్యోతి జీవనజ్యోతి ధనకొండ రాఘవయ్య చుక్క మాధవరావు ఎస్ అజయ్ కుమార్ చాట్ల శ్రీనివాసరావు భూపేంద్ర అంబోజీరత్నం కనక శ్రీ శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ వేణు ధనమ్మ సీత సున్నం ప్రవీణ్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## షానగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**రామడుగు, మే 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని షానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ గనుకొండ శైలజ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. గ్రామ స్థాయిలో ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వైద్యులు గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందించారు. ముఖ్యంగా రక్తపోటు, షుగర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి కళ్యాణ్, మాజీ సర్పంచ్ జి అశోక్ కుమార్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, వార్డు సభ్యులు పర్లపల్లి సురేష్, కొత్త రమ్య, అనిల్, ఎం. తిరుపతి, శ్రీధర్, రమేష్, మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్, ఇంచార్జ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను సన్మానించిన ఖానాపూర్ బార్ అసోసియేషన్

**ఖానాపూర్ మే 01 (ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మే డే సందర్భంగా ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు శాలువార్తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు అమూల్యమైనమని పట్టణ ప్రజల ఆరోగ్యానికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులందరూ కార్మికులను అభినందించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం న్యాయవాదులు ఎప్పుడు వారి వెంట ఉంటామని వారి హక్కుల భంగం కలిగినప్పుడు ముందు వరుసలో ఉండి వారి కోసం న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు ఈ సందర్భంగా కార్మికులు న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్,న్యాయవాది రాజుర సత్యం,న్యాయవాదులు బకశెట్టి కిషోర్,వెంకట్ మహేంద్ర,వినయ్,షబ్బీర్ పాష,షేక్ ఖదీర్,రసమల అశోక్,మున్సిపల్ కార్మిక నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు బాల భరోసా ఒక వరం.జిల్లా కలెక్టర్ అంకిత్

### మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా బాల భరోస కార్యక్రమం

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం రిపోర్టర్ ) మే 01**



శుక్రవారం స్థానిక జిల్లా కేంద్రం రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల భరోస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల భరోసా కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే,?న్యూరో డెవలప్‌మెంట్ నాడీ వ్యవస్థ సంబంధిత సమస్యలు,?శారీరక ఎదుగుదల లోపాలు,మానసిక వికాసంలో ఆలస్యం?వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని , దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. బాల భరోస కార్యక్రమం ముఖ్య ఉద్దేశ సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు.ప్రతి చిన్నారి శారీరక మరి మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి, అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కె టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టర్లలో వివరాలను నమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్ శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి ఈరోజు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని, అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ,సంతోషంగా సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి బేటి బచావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్,డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కె సిబ్బంది,నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు ,అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మే డే వేడుకలు

- కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ మిక్కిలినేని మనూ చౌదరి

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా) మే 01**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను ఘనంగా నిర్వహించారు. సమాజ నిర్మాణంలో కార్మికుల అపారమైన సేవలను స్మరించుకుంటూ, వారి కృషికి గౌరవం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ మిక్కిలినేని మనూ చౌదరి, ఐ.ఏ.ఎస్., ఈ సందర్భంగా కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్., అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కూడా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కృషి దేశ ఆర్థికాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పనివాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్మిక సంక్షేమం కోసం జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, కార్మికుల జీవిత స్థితిగతులను మెరుగుపరచడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సన్మానించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అంజనేయులు, ఈఎస్ఐ విభాగానికి చెందిన డా. కనక దుర్గాదేవి, ఐటీఐ మెడ్చల్ ప్రిన్సిపాల్ హనుమా నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మనోహర్ రెడ్డి ని ప్రశంసిస్తూ సత్కరించారు. అదనంగా, బాల కార్మికత్వం నుండి రక్షించబడిన మరియు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న కుమారి మీనా ను "బెస్ట్ చైల్డ్ సర్వైవర్"గా గుర్తించి సత్కరించారు. ఆమె పట్టుదల మరియు విద్యపై ఆసక్తిని అధికారులు అభినందించారు. అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ లక్ష్మీపతి కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ రాధిక నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు సాయి సుమన్ పి. మరియు అంజనేయులు కార్మికులకు కొత్త కార్మిక చట్టాలు (లేబర్ కోడ్స్) మరియు ఉద్యోగుల హక్కుల గురించి వివరణ ఇచ్చారు. వారు కార్మికులు తమ హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.జిల్లాలో కార్మికులకు అవగాహన కల్పించేందుకు మే 02 నుండి మే 10 వరకు ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో కార్మిక చట్టాలు, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడుతుంది.



## మేడ్చల్ జిల్లా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్‌కు కొత్త అధ్యక్షుడు నియామకం

**మేడ్చల్, మే 01 ( ప్రజాతీర్పు )**

మేడ్చల్ జిల్లా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్, లీగల్ అవేర్‌నెస్ అసోసియేషన్‌కు నూతన అధ్యక్షుడిగా కసాల కనకచారి (కె.కె. చారి) బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డివిజన్ ఏసీపీ చక్రపాణి, సిఐ ఆంజనేయులు చేతుల మీదుగా కనకచారికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కసాల కనకచారి మాట్లాడుతూ, సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డి. కమలాకర్, మేడ్చల్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ బత్తిని మీనా, తెలంగాణ రాష్ట్ర మహిళా యూత్ ప్రెసిడెంట్ ఎల్లంకి పూజిత, మేడిపల్లి వైస్ ప్రెసిడెంట్ జంగిడి తిరుపతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో గౌడ్ అన్న ఉరివేసుకొని ఆత్మహత్య

### ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో విదినపడ్డ కుటుంబం

**సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట మే 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కేసీఆర్ కాలనీలో ఓ గౌడన్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల,కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పందిర్ల శ్రీనివాస్ గౌడ్ (50) కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు... శుక్రవారం మధ్యాహ్నం ఏం జరిగిందో ఏమో భార్య ఓ శుభకార్యానికి ఇంటి నుంచి వెళ్లిపోగా శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో ఒంటరిగా ఉండి మానసిక ఆవేదనకు గురై ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శుభకారం నుంచి తిరిగి ఇంటికి వచ్చిన భార్య తలుపు తట్టి చూడడంతో శ్రీనివాస్ గౌడ్ ఫ్యానుకు ఉరివేసుకొని విగత జీవిగా కనిపించాడు.. బోరుణ బోధిస్తూ చుట్టుపక్కల వారి కి సమాచారం అందించింది. వెంటనే స్థానికులు అట్టమొత్తమై ఫ్యాన్ కు ఉరి వేసుకున్న శ్రీనివాస్ గౌడ్ ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్‌కు నూతన కమిషనర్‌గా బి. సుమతి

- సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై కఠిన చర్యలు
- టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌కు శ్రీకారం.

**మేడ్చల్ మల్కాజ్గిరి/ మే 01 (ప్రజాతీర్పు )**



మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌కు నూతన కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారిణి బి. సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే మీడియాతో మాట్లాడిన సీపీ, శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మల్కాజిగిరి కమిషనరేట్‌కు మొదటి మహిళ కమిషనర్‌గా నియమితులవడం గర్వంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడం తన మొదటి కర్తవ్యమని చెప్పారు. కమిషనరేట్‌కు ఉన్న ప్రశాంతత పేరును మరింత బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు."టెక్నాలజీతో నేరాలకు చెక్" నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించనున్నట్లు సీపీ తెలిపారు. ఎఐ ఆధారిత " టీజీ క్రిస్ట్ " ద్వారా నేరాలపై కఠిన నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రాసెస్ ఓరియెంటెడ్, రిజల్ట్ ఓరియెంటెడ్ విధానంతో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్‌పై దాడి... ట్రాఫిక్‌కు కట్టుదిట్టమైన నియంత్రణ సమాజానికి పెద్ద ముప్పుగా మారుతున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రివెన్షన్, డిటెక్షన్, సమర్థవంతమైన దర్యాప్తుతో డ్రగ్స్‌ను అరికడతామని స్పష్టం చేశారు. యువతను మత్తు బారిన పడకుండా ఎఐ ఆధారిత నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అలాగే కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వాహన రద్దీ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని చెప్పారు. ప్రజల ప్రయాణ భద్రతను మెరుగుపరచడమే తమ ప్రాధాన్యత అని వెల్లడించారు."ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, పారదర్శకతతో మా టీమ్ సేవలందిస్తుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, శాంతి భద్రతలను కాపాడటంలో ఎక్కడా రాజీ ఉండదు" అని సీపీ బి. సుమతి స్పష్టం చేశారు.

## కార్మికుల జెండాను ఎగరవేసిన మున్సిపాలిటీ సిబ్బంది

**ఖానాపూర్,మే 01 (ప్రజా తీర్పుప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందర మేడే సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కార్మిక జెండాను ఎగరవేసి అభినం దనలు తెలుపు కున్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ సిబ్బంది జావిద్, సురేష్, రమేష్ రాజేశ్వర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సామల సందీప్ రెడ్డి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే 01**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం వార్డు పరిధిలోని వెంకటాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా కలియుగ వైకుంఠుని కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్,ఆలయ ఈవో భాగ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో శుక్రవారం స్వామివారి కళ్యాణం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఎంతో ఘనంగా అశేష భక్తజన సంద్రం మధ్యలో కన్నుల పండుగ నిర్వహించారు.శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ధర్మకర్తలు ఉదారి వెంకటేష్ ముదిరాజ్, మెడగొని ఆంజనేయులు ముదిరాజ్, బండారి సుధాకర్, కంతి లావణ్య, అర్చకులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచి దేశం బాలరాజ్ గౌడ్, కొర్రెముల మాజీ సర్పంచి ఒరుగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఉదారి వేణుగోపాల్ ముదిరాజు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నీరుడి అశోక్, మాజీ ఎంపీటీసీ నీరుడి రామారావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ మెంబరు రేసు లక్ష్మారెడ్డి, బుర్ర కల్పన వెంకటేష్, పోచారం మాజీ వార్డ్ కౌన్సిలర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి, ఆకిటి బాల్ రెడ్డి, తదితర నాయకులు, చుట్టుపక్కల గ్రామాల, పట్టణవాసులు కలిసి అశేష భక్తజన జనసంద్రంలా తలపిస్తూ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ సీఐ కనకయ్య గౌడ్, ఎస్సైలు, తదితర పోలీస్ సిబ్బందితో పోలీస్ బందోబస్తుతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు.

## కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలి

### అదనపు కలెక్టర్ డి. వేణు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాపర్), మే 01:**



కార్మిక సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ డి. వేణు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మే డే సందర్భంగా అన్ని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శాఖలో పనిచేసే వారందరూ శ్రామికులేనని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. శ్రామిక హక్కులు, ప్రయోజనాలు దీర్ఘకాల పోరాటాల ఫలితంగా సాధ్యమయ్యాయని వివరించారు. 1886లో చికాగోలో జరిగిన కార్మిక ఉద్యమాల అనంతరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవానికి ఆవిర్భావమైందని, భారతదేశంలో 1923 నుంచి మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని కార్మిక సంఘాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కనీస వేతనాల చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, జిల్లాలోని సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీసీ, కేశోరం వంటి పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు అన్యాయం జరగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కార్మికులకు మే డే పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ, జిల్లా సహాయ కార్మిక అధికారి మొహమ్మద్ రఫీ, జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి పాల్గొన్నారు.



## బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**బోడుప్పల్/మే 01 (ప్రజాతీర్పు)**

బోడుప్పల్ వాసవి క్లబ్ మండు టెండలో మహా సాహసం చేసిన వాసవి క్లబ్ గత కొద్ది రోజులుగా ఎండల మూలంగా వాతావరణం లో మార్పు తో ప్రజలు వేడిమి తాపం తట్టుకోలేని పరిస్థితి ఉదయం ఎనిమిది కాగానే సూర్య ప్రతాపం చవి చూసే క్రమంలో బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా మరియు క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కమిటీ సహకారం తో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎండ వేడి నుండి ప్రజలకు కాస్త సేద తీరే విదంగా ""మజ్జిగ "" పంపిణి కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఆర్టీసీ సిబ్బంది, బస్సులో ప్రయాణికులకు, ఆటో, ట్రాలీ, దారిన వెళ్లే ప్రయాణికులకు, దారిలో వెళ్లే ప్రతీ ఒక్కరు చల్లని మజ్జిగ సేవించి క్లబ్ మెంబెర్స్ కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా అధ్యక్షులు కార్యదర్శి సిద్ది రాజేందర్, పసుపు నూరి శ్రీనివాస్ మాటల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 'మే' డే కార్మికుల దినోత్సవం రోజున గత పదకొండు సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలు చెట్లు నాటడం స్కూల్ లో బుక్స్ పశీపిణీ. మోటివేషన్ క్లాసు లు వివిధ రకాల ప్రజా అవసర కార్యక్రమం మా క్లబ్ మెంబెర్స్ సహకారం తో ప్రతీ సంవత్సరం ఎండ కాలం లో మజ్జిగ పంపిణి కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సామజిక కార్యకర్త రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డా.లక్ష్మీవీరమల్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వాసవి క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని క్లబ్ ఆధ్వర్యంలో ఇంకా అనేక ప్రజా కార్యక్రమాలు దిగ్విజయం గా కొనసాగించాలి అని క్లబ్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సామాజిక కార్యకర్త వేణు కూడా వాసవి క్లబ్ వారిని కొనియాడుతూ ఈ క్లబ్ ఇంకా అనేక జిల్లా లో కూడా సేవా కార్యక్ర మాలు చేస్తూ ప్రజల అత్యంత అవసరాలు తెచ్చేందుకు ముందుకు పోతుంది అని క్లబ్ నిర్వాహకులను అభినదించారు.

## కార్మికులకు వైద్య పరమైన సామాజిక భద్రత ప్రభుత్వం బాధ్యత

- గాంధారి అశోక్ సిఐటియు అధ్యక్షులు పోచారం.
- కార్మికులకు కనీస వేతనం చట్టాన్ని తెచ్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- వినోద్ రెడ్డి పోచారం సిఐటియు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 1:**



మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం -8వ వార్డు రాజీవ్ గృహకల్ప లోని వాటర్ ప్లాంట్ ప్రాంగణంలో అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం మేడే సందర్భంగా గాంధారి అశోక్ సిఐటియు ప్రెసిడెంట్ పోచారం, జిహెచ్ఎంసి కార్మికుల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగరవేసి కార్మికులు స్వీట్లు పంచుకుంటూ.. మేడే పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోచారం డివిజన్ సీఐటీయూ అధ్యక్షులు గాంధారి అశోక్ మాట్లాడుతూ... మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) స్ఫూర్తి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చాలామంది మేడే అంటే కేవలం 1886 నాటి షికాగో పోరాటంలో మాత్రమే భావిస్తారు. కానీ భారతదేశంలో కార్మికులు అనుభవిస్తున్న ఎన్నో హక్కులు చట్టాకు మూలపురుషుడు డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ కార్మిక హక్కుల యోధుడిగా భారత దేశ కార్మిక చట్టాల రూపశిల్పిగా ఆయన చేసిన కృషిని ఈ మేడే సందర్భంగా మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలి. అనునిత్యం కార్మికులంతా కలిసిమెలిసి ఉండాలని కార్మికులకు భారంగా ఉన్న పని గంటలు తగ్గించి, వేతనాలు పెంచాలని 44 కార్మిక చట్టాలు కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 4 లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచి పెడుతుందన్నారు. దీంతో కార్మికుల పొట్ట కొడుతుందని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న తరుణంలో, కార్మికులు మరింత ఐక్యతతో పోరాడి కార్మికుల హక్కులను సాధించుకోవాలని పోచారం డివిజన్ సిఐటియు అధ్యక్షులు గాంధారి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మికులు వినోద్ రెడ్డి క్యాషియర్, డి. దవులు శివ, ప్రభాకర్, సహదేవ్, సబ్బు, నరసింహ, సిహెచ్ లింగస్వామి, ఆంజనేయులు, మురళి, కిరణ్, స్వామి, రవి, వినోద్, జమ్మన్న, కే మమత, ఎస్. శాంతమ్మ, ఆర్ కళావతి, జీ హేమలత, పి లత, డి వెంకటమ్మ, ఆర్ ఐలమ్మ, కే సుగుణ, కే కవిత, ఎస్ జంగమ్మ, డి మౌనిక, వాణి, కృష్ణవేణి, జి సరిత, సిహెచ్ ఎల్లమ్మ, మంజుల, జి శ్రావణి, జి అందాలు, పి సంగీత, జి సావిత్రి, విజయ, లలిత తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020